# కాంగ్రెస్ దే గెలుపు పక్కా

- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, పిభ్రవరి 11 నీలగిరి వార్త :**

తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే గెలుపు పక్కా అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా తాండూరు పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, ఓటింగ్ సరళని స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు.



నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
గురువారం
12.02.2026

# మున్సిపల్ ఎలక్షన్ సరళి, పోలీసు బందోబస్తు

## ఏర్పాట్లను పరిశీలించిన: జిల్లా ఎస్పీ

- ఎజిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్న మున్సిపల్ ఎన్నికలు.
- ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి ఆదేశాలు
- పోలింగ్ కేంద్రాలు మరియు కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా, జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్స్వాడలోని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని అక్కడ భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఆయన కామారెడ్డి పట్టణంలోని డ్రైవర్స్ కాలనీ, హరిజనవాడ, గొల్లవాడ, గ్లూని బాయ్స్ హై స్కూల్, వీరాా ఆర్బీ నగర్, గ్లూని హై స్కూల్దేవున్పల్లి, వీరాా చీ+ూ'ం కాలనీ, లింగాపూర్ గ్లూని, పంచముఖి హనుమాన్ వీఖూా వంటి కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్తో కలిసి ఎల్లారెడ్డి మరియు బాన్స్వాడలోని పోలింగ్ కేంద్రాలు మరియు కౌంటింగ్ సెంటర్లను పరిశీలించడం జరిగింది.ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలీసుల పటిష్ట బందోబస్తు ఉన్నది. పోలింగ్ కేంద్రాల పరిధిలో 163 దీచీూా (144 సెక్షన్) అమలులో ఉంది, ఐదుగురికి పైగా గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధించబడింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రత్యేక పోలీస్ నిఘా కొనసాగుతుందని ఎస్పీ తెలిపారు. ప్రతి సిబ్బంది ఓటర్లతో మర్యాద పూర్వకంగా మాట్లాడుతూ సమర్థంగా వ్యవహరించాలి అని సూచించారు.ఎస్పీ చట్ట ఉల్లంఘనలకు, బెదిరింపులు, ప్రలోభాలు లేదా గందరగోళం సృష్టించే ప్రయత్నాలకు ఎలాంటి తావు లేదని, అవసరమైతే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టంగా తెలియజేశారు. జిల్లా ఎస్పీ ఓటర్లను భయభ్రాంతుల్లేని, స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించడానికి ప్రోత్సహిస్తూ, పోలీస్ శాఖ పూర్తి స్థాయి భద్రతను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకారం అందిస్తూ, ప్రజాస్వామ్య పండుగను ప్రశాంతంగా, గౌరవప్రదంగా ముగించేందుకు బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి అడ్మిన్ కె నర్సింహారెడ్డి ల, ఏ ఎస్పి బి చైతన్య రెడ్డి, శ్రీ, కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, రూరల్ సీఐ రామన్, ఎల్లారెడ్డి డిఎస్పీ వైఎస్ శ్రీనివాసరావు, ఎస్హెచ్ఓ మహేష్, బాన్సువాడ ఎస్హెచ్ఓ శ్రీధర్, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వార్డుల అభివృద్ధి, సదుపాయాలను ఏర్పాటు చేసుకునేదే ఈ ఎన్నిక

- కోదాడలో మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి ఉత్తమ్ దంపతులు
- మంత్రి, కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 11**

మునగాల:కోదాడ: వార్డుల అభివృద్ధి, మౌళిక సదుపాయాలు కల్పించుకునే అవకాశమే ఈ ఎన్నిక అని మంత్రి, కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. బుధవారం 14వ వార్డు 34వ పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ఓటు హక్కును ప్రతీ ఒక్కరు స్వేచ్ఛయుతమైన వాతావరణంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఐదు సంవత్సరాల మున్సిపల్ భావితవ్యాన్ని ఈఎన్నిక నిర్ణయిస్తుందన్నారు. ప్రజలందరూ విధిగా పోలింగ్ లో పాల్గొని తమ అందుబాటులో ఉండే నాయకులను ఎన్నుకోవాలన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పనిచేస్తుందని, ప్రతి ఒక్కరూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వానికి మద్దతుగా నిలబడాలని వారు కోరారు.వారివెంట సీఎల్పీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.



# ఫిబ్రవరి 14న జగన్నాధపురం గ్రామంలో అమరవీరుల స్మారక సభను జయప్రదం చేయండి

- 14న అమరవీరులస్మారక సభకు సిపిఎం పార్టీరాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాక
- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి,కామ్రేడ్ బుర్రి శ్రీరాములు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 11**

మునగాల:మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని రద్దు చేసి కేంద్రలో బిజెపి ప్రభుత్వం జి రామ్ జి చట్టాన్ని తీసుకురావడాని సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తున్నామని సిపిఎం పార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు.బుధవారం నరసింహుల గూడెం, జగన్నాధపురం,కలకోవ, గ్రామాలలో సిపిఎం పార్టీ శాఖ సమావేశంలో బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ,ఈనెల 14న జగన్నాధపురం గ్రామంలో అమరవీరుల స్మారక సభ జరుగుతుందని,ఈసభకు సిపిఎం పార్టీరాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరవుతున్నారని అన్నారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన శాఖసమావేశాలలోవారు మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్ముకుంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీసభ్యులు షేక్ సైదా, జూలకంటివిజయలక్ష్మి, మండలకమిటీ సభ్యులు వీరబోయిన వెంకన్న, వి బ్రహ్మం,జె కొండారెడ్డి,సర్పంచ్ మండవ వెంకటాద్రి, అనంతుల గురవయ్య, పార్టీశాఖ కార్యదర్శులుతదితరులు పాల్గొన్నారు.







# కామారెడ్డి జిల్లాలో 6శాతం పోలింగ్ నమోదు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో 6శాతం పోలింగ్ నమోదు..కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఉదయం 7 గంటలకు అరకొరగా ఓటర్లతో ప్రారంభమైన పోలింగ్ ఇప్పుడిప్పుడే పుంజుకుంటోంది.

కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఉదయం 7 గంటలకు అరకొరగా ఓటర్లతో ప్రారంభమైన పోలింగ్ ఇప్పుడిప్పుడే పుంజుకుంటోంది. సాయంత్రం 5 గంటల వరకు సమయం ఉండటంతో ఓటర్లు ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు.జిల్లాలోని నాలుగు మున్సి పాలిటీల్లో..జిల్లాలో నాలుగు మున్సి పాలిటీలలో 1,49,525 మంది ఓటర్లు ఉండగా ఉదయం 9 గంటల వరకు 8,970 మంది మాత్రమే ఓటుహక్కు వినియోగించుకోగా కేవలం 6శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. కామారెడ్డి మున్సిపాలిటీలో 99,313 మంది ఓటర్లకు 3,662 మంది ఓటు వేయగా 3.69 శాతం, ఎల్లారెడ్డిలో 13,265 మంది ఓటర్లకు 1,182 మంది ఓటుహక్కు వినియోగించుకోగా 8.91 శాతం, బాన్సువాడలో 24,188 మంది ఓటర్లకు 2,296 మంది ఓటుహక్కు వినియోగించుకోగా 9.49 శాతం, బిచ్కుంద మున్సిపాలిటీలో 12,789 మంది ఓటర్లకు 1,830 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోగా 14.34 పోలింగ్ శాతం నమోదైంది. బిచ్కుంద మున్సిపాలిటీలో అత్యధికంగా.. నాలుగు మున్సిపాలిటీలలో బిచ్కుంద మున్సిపాలిటీ (లో అత్యధికంగా 14.34 పోలింగ్ నమోదు కాగా ఆత్యల్పంగా కామారెడ్డి మున్సిపాలిటీ లో కేవలం 3.69 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. ఓటర్లను పోలింగ్ బూత్ లకు తీసుకు రావడానికి కౌన్సిలర్ అభ్యర్థులు నానా పాట్లు పడుతున్నారు. తొందరగా వచ్చి ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరుతున్నారు. అభ్యర్థుల అనుచరులు ప్రత్యేక ఆటోల్లో ఓటర్లను పోలింగ్ బూత్లకు తరలిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఓటరు జాబితా, ఓటరు స్లిప్పులతో సిబ్బందికి కేంద్రాలలో నియమించారు. వృద్ధులకు, వికలాంగులకు ప్రత్యేకంగా వీల్ చైర్లు అందుబాటులో ఉంచారు.

### ఎమ్మెల్యే కేవీఆర్

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పలువురు నాయకులు పోలింగ్ కేంద్రాలలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి బతుకమ్మ కుంటలోని 54 వ పోలింగ్ బూత్లో ఉదయం 8 గంటలకు తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కామారెడ్డి మున్సిపాలిటీలో బీజేపీ అత్యధిక స్థానాలు గెలుచుకుని చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోబోతుందన్నారు.

### ఓటు వేసిన షబ్బీర్ అలీ

గంజ్ పాఠశాలలోని ఉదయం 10 గంటలకు 150వ పోలింగ్ బూత్లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కామారెడ్డి మున్సిపాలిటీ కాంగ్రెస్ ఖాతాలో పడబోతుందన్నారు. పట్టణంలోని లిమ్రా గార్డెన్ సమీపంలో 55 పోలింగ్ బూత్లో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రతిఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు.

# ఓటు ఎవరో వేశారు నా హక్కు దోచేశారు

- తొలి ఓటరుకు చేదు అనుభవం
- ఆవేదన వ్యక్తం చేసిన బోడం పాటి చందన
- షాద్ నగర్ 8వార్డు లో పోలింగ్ లో సంఘటన

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

**11/02/2026**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఉన్న అత్యంత విలువైన హక్కు. కానీ అదే హక్కు తనకుండగానే దోచుకుపోయారని ఒక యువ ఓటరు ఆవేదన వ్యక్తం చేసిన ఘటన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా వెలుగులోకి వచ్చింది. 8వ వార్డుకు చెందిన బోడం పాటి చందన ఈసారి తొలిసారిగా ఓటు వేయాలని ఉత్సాహంగా పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. ప్రజాస్వామ్య పండుగలో భాగమవ్వాలనే ఆనందంతో బూత్‌లోకి వెళ్లి తన పేరు చెక్ చేయగా, అధికారులు చెప్పిన మాట ఆమెను షాక్‌కు గురి చేసింది. మీ ఓటు ఇప్పటికే నమోదైంది. ఎవరో వేసి వెళ్లారు అని సిబ్బంది సమాధానం ఇచ్చారు. దీంతో ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురైన చందన...నాకున్న ఒక్క ఓటు హక్కు ఇలా దోచుకుంటే ఎలా? నేను వేయకుండానే ఎలా నమోదవుతుంది? అంటూ ప్రశ్నించారు. మొదటిసారి ఓటు వేయాలనే ఆశతో వచ్చిన తనకు ఇలా జరగడం బాధాకరమని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఘటనతో పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా లోపాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఓటర్ల వివరాల ధృవీకరణలో నిర్లక్ష్యం కారణమా? లేక బోగస్ ఓటింగ్ జరిగిందా? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు దీనిపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక్క ఓటు కూడా అమూల్యం. అలాంటి హక్కు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఓటర్లు డిమాండ్ చేస్తున్నారు. నాకున్న ఒక ఓటు హక్కు నేనే వేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా అభ్యర్థించారు. ఓటు హక్కు రక్షణే నిజమైన ప్రజాస్వామ్యానికి బలం అలాంటి ఓటు హక్కు చోరికి గురైతే ఎలా అంటూ అధికారులను నిలదీశారు. సంబంధిత అధికారులు వెంటనే దీనిపై సమగ్ర విచారణ చేపట్టి తమకు న్యాయం చేయవలసిందిగా కోరారు.



# మహాత్మాగాంధీ జాతీయ అవార్డుల కార్యక్రమంలో సేవా పురస్కారం అందుకున్న పి.నాగులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

హైదరాబాద్ నగరం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మాగాంధీ జాతీయ అవార్డు కార్యక్రమంలో సంఘ సేవకులు, వికలాంగుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ పి.నాగులు కి వారు వికలాంగుల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న సందర్భంగా వారి విశిష్ట సేవలను గుర్తించి వారికి సేవా పురస్కారం ను సినీ గాయకుడు నల్గొండ గద్దర్ నరసన్న చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రం లను అందజేశారు .ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, సినీ నటులు పసునూరి శ్రీనివాస్, పటాన్ చెరు పద్మశాలి సంఘం జనరల్ సెక్రటరీ, టి ఆర్ పి ఎస్ సంగారెడ్డి జాయింట్ సెక్రటరీ వై.వి రమణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# డివిజన్ అభివృద్ధి కోసం సుమారు రూ.168 కోట్ల విలువైన పనులు చేపట్టామని తెలిపారు

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

నేరేడ్మెట్ డివిజన్‌కు చెందిన కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి దంపతులు ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నేరేడ్మెట్‌లోని తమ కార్యాలయంలో స్థానిక కాలనీల నాయకులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు, మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో ఇతర కార్పొరేటర్లు సాధించలేనన్ని నిధులను తీసుకువచ్చి డివిజన్‌లో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. గత ఐదు సంవత్సరాల కాలంలో పార్టీ, కుల, మత భేదాలు లేకుండా అనేక మంది నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తమకు అండగా నిలిచారని, అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. డివిజన్ అభివృద్ధి కోసం సుమారు రూ.168 కోట్ల విలువైన పనులు చేపట్టామని చెప్పారు. ఈ నిధుల సమీకరణలో సహకరించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎంపీ ఈటెల రాజేందర్‌లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ భవిష్యత్తులో కూడా సేవ చేసేందుకు ఎప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. నేరేడ్మెట్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లో డ్రైనేజ్, రోడ్లు, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన పనుల్లో దాదాపు 8090 శాతం పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన



అభివృద్ధి పనులు కూడా కొనసాగుతున్నాయని, త్వరలోనే పూర్తి చేస్తామని మీడియాకు వివరించారు. ప్రజల సహకారంతోనే ఈ స్థాయి అభివృద్ధి సాధ్యమైందని, ముందుకు కూడా అదే విధంగా ప్రజల కోసం పని చేస్తామని కార్పొరేటర్ దంపతులు స్పష్టం చేశారు.

# ప్రజాస్వామ్యానికి పునాది: ఓటు వేయడం ద్వారా మనం ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వాములవుతాము

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

ప్రశ్నించే హక్కు: సరైన నాయకుడిని ఎంచుకోవడం ద్వారా మన సమస్యలను పరిష్కరిం చుకునే బాధ్యతను వారికి అప్పగిస్తాము. మార్పుకు నాంది: ఒకే ఒక ఓటు అభ్యర్థి గెలుపోటములను మార్చగలదు అని సామాజికవేత్త నిల రవీందర్ రంగారెడ్డి జిల్లా షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఓటు వేసి అనంతరం ఒక ప్రకటనలో తెలియజేశారు.



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖేల్ ఖతం

- తాండూరు మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీదే
- -మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

**తాండూరు, పిభ్రవరి 11 నీలగిరి వార్త :**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖేల్ ఖతం, తాండూరు మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీదే హవా అని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. తాండూరులో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం అన్నారు. 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి ప్రజలు ఓటు రూపంలో తమ కోపాన్ని చూపించబోతున్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి బుధవారం తాండూరు పట్టణ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఓటింగ్ సరళని బీఆర్ఎస్ పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. జూనియర్ కాలేజ్ సమీపంలో మీడియా పాయింట్ వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో 28 సీట్లు బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోబోతుందని ధీమా వ్యక్తం చేశారు.



# నేతాజీ నగర్ కాలనీలో విద్యుత్ సమస్యను పరిష్కరించిన అధికారులకు ధన్యవాదాలు

- కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

గచ్చిబౌలి నేతాజీ నగర్ కాలనీలో విద్యుత్ లో వోల్టేజ్ కారణంగా కాలనీ ప్రజలు కరెంటు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలపై కాలనీ అధ్యక్షులు బేరి రామ్ చందర్ యాదవ్ విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా నల్లగండ్ల ఏఈ ,గచ్చిబౌలి ఏడిడి ఈ కి సమాచారం ఇవ్వగా వారు సానుకూలంగా స్పందించి నేతాజీ నగర్ లో పాత ట్రాన్స్ఫారం తీసి కొత్త ట్రాన్స్ఫారం వేయడం జరిగింది. హండ్రెడ్100 కె వి ఏ నుండి 160 కె.వి కెపాసిటీగా పెంచడం జరిగింది. కరెంట్ లైన్మెన్ రమేష్ సిబ్బంది ద్వారా ట్రాన్స్ఫార్మర్ అమర్చడం జరిగింది. నేతాజీ నగర్ కాలనీలో లో వోల్టేజ్ సమస్యల్ని సత్వరమే పరిష్కరించినందుకు విద్యుత్ శాఖ ఏ ఈ, ఏ డి డి ఈ అధికారులకు ధన్యవాదాలు తెలియజేసినారు కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్.



# ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దంపతులు

**తాండూరు,పిభ్రవరి 11 నీలగిరి వార్త :**

తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ (వార్డు నంబర్ 12)లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఓటు వేసి సింబల్ చూపిస్తున్న ఎమ్మెల్యే కుటుంబం

# కీ "శే స్వర్గీయ. గడ్డం శైలజమ్మ జయంతి చిత్రపటానికి పూలమాలవేసిన

- తెలంగాణ శాసనసభ సభపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గడ్డం.అనన్య పూలమాలలతో నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు.. ఈ సందర్భంగా అనన్య మాట్లాడుతూ శైలజమ్మ ఆశయ సాధనకై కృషి చేస్తామని (గ్యాక్‌లి) చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇకపై అవి మరింత ఉద్ధృతంగా కొనసాగుతాయని పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా శైలజమ్మ ఆశీస్సులతో రాజకీయాల్లోకి రావడం జరిగిందని వికారాబాద్ ప్రజల లిప్రేమబిమానురాగాలకు ఎల్లప్పుడు కృతజ్ఞతురాలినై కష్టసుఖాల్లో తోడుంటానని తెలియజేశారు.. ఈకార్యక్రమంలో సినియర్ కాంగ్రెస్ నాయకులు నరోత్తం రెడ్డి , మాజీ గ్రంథాలయ చైర్మన్ కొండల్ రెడ్డి , సుభాష్ యాదవ్ , టీపీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి రఘుపతి రెడ్డి , వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ , ధరూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలు బాలిక కుటుంబానికి నిత్యావసర వస్తువులు పంపిణీ

**తాండూరు,పిభ్రవరి 11 నీలగిరి వార్త:**

టాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన బాలికకు కుటుంబానికి అంబేద్కర్ ప్రజా సంఘం నాయకులు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. తాండూర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ చెందిన మాసానికిష్టప్ప కూతురు అనూష (15)జనవరి 28న నవపేట్ మండలం ముబారక్పూర్ గ్రామానికి చెందిన దయాకర్ రెడ్డి వద్ద పొలం పనులు చేసేందుకు ట్రాక్టర్ పై వెళ్ళుతుండగా ప్రమాద వశాత్తు బోల్తా పడి చనిపోయిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, నాయకులు దర్శన్, వికారాబాద్ జిల్లా కార్యదర్శి బి జె వెంకటేష్, రమేష్, మల్లేష్ లు కుటుంబ సభ్యులకు నిత్య అవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు ప్రకాశం, అంజి, సుందర్ తదితరులు పాల్గొన్నారు.



సరుకులు పంపిణీ చేస్తున్న అంబేద్కర్ ప్రజా సంఘం నాయకులు

# చేవెళ్ల మున్సిపాలిటీ లో పోలింగ్ కేంద్రాల సందర్శన

**కూకట్ పల్లి నీలగిరి వార్త**

చేవెళ్ల మున్సిపాలిటీలో పోలింగ్ జరుగుతున్న సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ బీజేపీ ఎన్నికల ఇంచార్జ్ ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు పూర్తిగా స్వేచ్ఛాయుతంగా, న్యాయబద్ధంగా, శాంతియుత వాతావరణంలో జరగాలని అధికారులను కోరారు. అలాగే బీజేపీ పోలింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, పోలింగ్ ఏజెంట్లు పాల్గొన్నారు.



# సూర్యాపేట మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాదిస్తుంది

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట మున్సిపాలిటీ కి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత 46వ వార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ లతో కలిసి వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఐదు మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటుందని అన్నారు. సూర్యాపేట పట్టణంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని, ప్రతి వార్డులో పార్టీ విజయపథంలో ముందుకు దూసుకుపోతుందని, 40 స్థానాలను గెలుస్తుందని వారు అన్నారు. మాజీ మంత్రి , పదేళ్ల పాటు పరిపాలన చేసిన గుంటకండ్ల జగదీశ్ రెడ్డి రెడ్డి సూర్యాపేటకు చేసిందేమిలేదని, కాంగ్రెస్ పార్టీ వస్తే సూర్యాపేట అభివృద్ధి చెందుతుందని, ప్రజలు అర్థం చేసుకున్నారని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటిస్తుందని, బీసీలకు 48% ఎస్సీలకు 9 సీట్లు, ముస్లింలకు ఆరు సీట్లు ఇచ్చిందని మున్సిపల్ చైర్మన్ పదవి ఆర్యవైశ్య మహిళకు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ నెల 13 న జరిగే కౌంటింగ్ తర్వాత కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున సంబరాలు జరుగుతుందని తెలిపారు..



# రేపాలగ్రామఅభివృద్ధి బాటలో సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: ఫిబ్రవరి 11:-**

మునగాల:మండలపరిధిలోని రేపాల గ్రామంలో,మురికి కాలువల్లో చెత్త పేరుకుపోవడం దోమలు వృప్తి చెంది గ్రామప్రజలు ఇబ్బంది పడడం ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ, చొరవ తీసుకొని పేరుకుపోయిన చెత్తను మట్టిని తొలగింప చేస్తున్నారు. బుధవారం కార్మికులను ఏర్పాటు చేసి గ్రామంలోని మురికి కాలువలు శుభ్రం చేయించి గ్రామ వీధులలో మురికి నీరు నిలవకుండా ప్రధాన కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని కార్మికులతో శుభ్రం చేయించారు. సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని గ్రామంలో వీధి దీపాలు, నీటి సరఫరా, మురికి కాలువలు మరియు గ్రామాలలో ఇంటింటి నీటి హౌస్ లు నిండి పొర్లిపోవడం వల్ల వీధులలో నీటిని రానివ్వకుండా ఉంచుకోవాలి ప్రజలుకి సూచన ఇచ్చినాడు అలాగే 10 వార్డులో పైపులైన్లో ఇరుక్కు పట్టిన చెట్ల ఏర్లు తీయించుట జరిగినది . శుభ్రం చేయించడం వలన ప్రజలకు ఇబ్బంది కలవకుండా చూడడం గ్రామ పంచాయతీ పాలకుల బాధ్యత అని అన్నారు. ఆయన వెంట కుంటి గొల్ల కృష్ణమూర్తి, మొగిలిచర్ల వెంకటేశ్వర్లు, గండు సైదులు, గండు సతీష్, చిట్యాల వీరయ్య ఉన్నారు.



# అమెరికా ప్రయాణం వాయిదా కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లోఓటు హక్కుపై మక్కువ

- ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల కుమారుడు సామినేని చంద్రవదన్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 11**

మునగాల:ఓటు హక్కు విలువను చాటిచెబుతూ కోదాడ మాజీ పురపాలక చైర్‌పర్సన్ సామినేని ప్రమీల కుమారుడు సామినేని చంద్రవదన్ ఆదర్శంగా నిలిచారు. అమెరికా వెళ్లవలసిన తన ప్రయాణాన్ని వాయిదా వేసుకుని మరీ మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఆయన పట్టణానికి చేరుకున్నారు. బుధవారం తమ్మరలోని 4వ వార్డు పోలింగ్ కేంద్రంలో ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, విదేశీ ప్రయాణం కంటే దేశ పౌరుడిగా ఓటు వేయడమే తనకు ప్రాధాన్యమని పేర్కొన్నారు...





# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిన "మోవాడ్ "గ్రామ ప్రజలు

సర్పంచ్ కొర్కాట సుష్మతో పాటు 300 మందికి పైగా కార్యకర్తలకు కండువా కప్పిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**జన్నారం 11 ఫిబ్రవరి నీలగిరి వార్త:**

ఆసిఫాబాద్ మండలంలోని మోవాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని చెల్కగుడా గ్రామంలో మంగళవారం గ్రామ సమస్యలపై ఏర్పాటు చేసిన సభకు కాంగ్రెస్ పార్టీ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుగుణక్క ఆధ్వర్యంలో ఇండిపెండెంట్‌గా గెలుపొందిన మోవాడ్ గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్కాట సుష్మ, ఉపసర్పంచ్ ఆత్రం నీలాబాయితో పాటు సుమారు మూడు వందల మందికి పైగా కార్యకర్తలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడే పార్టీ. గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమం, ఆదివాసీ గూడాల పురోగతే మా లక్ష్యం. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అనేక గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదు. ముఖ్యంగా ఆదివాసీ గూడాలు మౌలిక సదుపాయాల కోసం ఇప్పటికీ ఎదురుచూస్తున్నాయి. రోడ్లు లేవు, తాగునీటి సమస్యలు తీవ్రముగా ఉన్నాయి, యువతకు ఉపాధి అవకాశాలు అందలేదు. ఇది గత పాలకుల వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఆదివాసీ గూడాలు సమస్యలతో మగ్గిపోకుండా, ప్రతి గూడకు అభివృద్ధి చేరేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది. ప్రజలు విశ్వాసంతో కాంగ్రెస్ వైపు వస్తున్నారు. మోవాడ్ గ్రామంలో జరిగిన ఈ భారీ చేరికలు ప్రజల్లో మార్పుకు సంకేతం. అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తలుపులు ఎప్పుడూ తెరిచి ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపడితేనే గ్రామ సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని, స్థానిక నాయకత్వంతో కలిసి ప్రతి సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని సుగుణక్క హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోవాడ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆత్రం నగరావు, చోపాన్ గూడ గ్రామ పటేల్ కోర్కాట ప్రకాష్, చోపాన్ గూడా గ్రామ పటేల్ మాడవి లక్ష్మణ్, వదిగొంది పటేల్ సిడం పోత, చెల్కగుడా పటేల్ కోర్కెట లింగు, టేకం జైతు, ఆత్రం ఆనందరావు పటేల్, ఆత్రం అంబరావు పటేల్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. –డీసీసీ కార్యాలయం, కుమురం భీం ఆసిఫాబాద్ మగ్గిపోకుండా, ప్రతి గూడకు అభివృద్ధి చేరేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని,ప్రజలు విశ్వాసంతో కాంగ్రెస్ వైపు వస్తున్నారని,మోవాడ్ గ్రామంలో జరిగిన ఈ భారీ చేరికలు ప్రజల్లో మార్పుకు సంకేతశీ అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తలుపులు ఎప్పుడూ తెరిచి ఉంటాయని సుగుణక్క తెలిపారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపడితేనే గ్రామ సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని, స్థానిక నాయకత్వంతో కలిసి ప్రతి సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని సుగుణక్క హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోవాడ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆత్రం నగరావు, చోపాన్ గూడ గ్రామ పటేల్ కోర్కాట ప్రకాష్, చోపాన్ గూడా గ్రామ పటేల్ మాడవి లక్ష్మణ్, వదిగొంది పటేల్ సిడం పోత, చెల్కగుడా పటేల్ కోర్కెట లింగు, టేకం జైతు, ఆత్రం ఆనందరావు పటేల్, ఆత్రం అంబరావు పటేల్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# కన్నతల్లి మరణించినా.. వీడని ఓటు బాధ్యత!

మాతృ వియోగం బాధలోనూ ఓటు హక్కు వినియోగించుకున్న గావు అనిత

అంబేడ్కర్ కాలనీలో ఓటు విలువను చాటిన మహిళ

రామాయంపేటలో ఆదర్శంగా నిలిచిన ఘటన

**రామాయంపేట, ఫిబ్రవరి 11నీలగిరి వార్త:**

రామాయంపేట మున్సిపల్ ఎన్నికల వేళ ఓ హృదయ విదారక సంఘటన చోటుచేసుకుంది. కన్నతల్లి మరణించిన పుట్టెడు దుఃఖంలోనూ ఆ మహిళ ప్రజాస్వామ్య బాధ్యతను మరువలేదు. తన తల్లి మృతదేహం కళ్లముందే ఉన్నా, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కల్పించిన ఓటు హక్కు విలువను చాటుతూ పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేసి అందరినీ కదిలించారు. వివరాల్లోకి వెళ్తే.. పట్టణంలోని అంబేడ్కర్ కాలనీకి చెందిన గావు అనితను చూడటానికి ఆమె తల్లి రామాయంపేట వచ్చారు. అయితే, బుధవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో తల్లికి ఒక్కసారిగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతురాలి స్వగ్రామం గణపురం మండలం శమ్నాపూర్ గ్రామం. కళ్లముందే తల్లి ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. తల్లి మరణవార్తతో బంధువులంతా శోకసంద్రంలో ఉండగా, అనిత మరియు ఆమె భర్త సురేందర్ మాత్రం ఓటు హక్కు వినియోగించుకోవాలని నిర్ణయించుకున్నారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించే ముందు, అంబేడ్కర్ కాలనీలోని పోలింగ్ కేంద్రానికి చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వదులుకోకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.



# మున్సిపాలిటీ పోలింగ్ సరళిని పరిశీలించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**జన్నారం 11 ఫిబ్రవరి నీలగిరి వార్త:**

బుధవారం జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పరిశీలించారు. పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆమె, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మరియు పోలింగ్ ఏజెంట్లతో మాట్లాడి పోలింగ్ సరళి గురించి వివరాలు తెలుసుకున్నారు. ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగేలా అందరూ సహకరించాలని సుగుణక్క పిలుపునిచ్చారు. సుగుణక్క వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.



# నేటి భారత్ బంద్‌కు కాంగ్రెస్ పూర్తి మద్దతు

- డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**జన్నారం 2ఫిబ్రవరి నీలగిరి వార్త:**



ఈనెల 12న 10 కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల మద్దతుతో నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మె (భారత్ బంద్)కు పూర్తి ఐక్యతా మద్దతు తెలుపుతున్నట్లు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తెలిపారు. బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక సంస్కరణలు, కొత్త లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను బలహీన పరచాయని ఆమె విమర్శించారు. ఉద్యోగ భద్రతను తగ్గించి, యజమానులకు అధిక స్వేచ్ఛ కల్పించడం ద్వారా కార్మికుల జీవనోపాధిపై ప్రభావశీచూపుతున్నాయని పేర్కొన్నారు. రైతు సంఘాలు కూడా ఈ బంద్‌కు మద్దతు తెలపడం పరిస్థితుల తీవ్రతకు నిదర్శనమని తెలిపారు.లికార్మికులు, రైతుల న్యాయం మరియు గౌరవం కోసం జరుగుతున్న ఈ ప్రజాస్వామ్య పోరాటంలో కుమురం భీం జిల్లాలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సంఘీభావంగా నిలవాలని, మండల కేంద్రాల్లో మండల అధ్యక్షులు ఇబ్బందును విజయవంతం చేయాలని సుగుణక్క పిలుపునిచ్చారు.

# శంషాబాద్ జోన్‌ను హైదరాబాద్‌లో కలపొద్దు శంషాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్

**శంషాబాద్, ఫిబ్రవరి 11 నీలగిరి వార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రతిపాదించిన మూడు కార్పొరేషన్‌ల ఏర్పాటు అంశంపై వెంటనే పునరాలోచన చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శంషాబాద్ జోన్‌ను హైద రాబాద్ కార్పొరేషన్‌లో విలీనం చేయకుండా, ప్రత్యేకంగా శంషాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం శంషాబాద్‌తో పాటు రంగారెడ్డి జిల్లా ఉనికిని బలహీనపరిచే విధంగా చర్యలు తీసుకుంటోందని తీవ్రంగా విమర్శించారు. శంషాబాద్ జోన్‌తో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలను హైదరాబాద్ కార్పొరేషన్‌లో విలీనం చేస్తే శంషాబాద్. రంగారెడ్డి జిల్లా ఉనికి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు . రంగారెడ్డి జిల్లాలోని పలు పాత మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీ పరిధిలోని సంబంధిత డివిజన్‌లను సమగ్రంగా కలిపి శంషాబాద్‌ను ప్రత్యేక కార్పొరేషన్‌గా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ రంగ విస్తరణ, పారిశ్రామిక అభివృద్ధితో వేగంగా ఎదుగుతున్న శంషాబాద్‌కు ప్రత్యేక పరిపాలనా వ్యవస్థ అవసరమని సూచించారు.ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మంచర్ల శ్రీనివాస్ అన్నారు. స్థానిక అవసరాలు, అభివృద్ధి ప్రణాళికలు, భవిష్యత్ దృష్టిని గౌరవిస్తూ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# అబ్బుగూడెం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ

## - ఉమ్మడి ఖమ్మం జిల్లా గోపాలమిత్ర ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం

**అన్నపురెడ్డిపల్లి‘ ఫిబ్రవరి 11, నీలగిరి వార్త న్యూస్:-**

అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి ఖమ్మం జిల్లా గోపాలమిత్ర పశు వైద్య శిబిరం ఆధ్వర్యంలో పాడి పశువులకు సూడు పరీక్షలు నిర్వహించడం జరిగింది, కోళ్లకు పశువులకు మేకలకు గొర్లకు బలం మందులు నత్తల మందులు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో డాక్టర్ బుచ్చిబాబు, వి ఎల్ వో కృష్ణ,టీ రవి,రాజాపురం, జి ఎం సి సూపర్వైజర్ ఆర్ చెన్నారావు,గోపాలమిత్ర బి మధు,గోపాలమిత్ర తాటి వెంకటేశ్వరరావు, వి ఏ నరేష్, గ్రామ సర్పంచ్ కురం రాము, మరియు గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.





# సప్తధాములో మహాలింగార్చన, రుద్రహోమము, శివ పార్వతుల కళ్యాణం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మహాశివరాత్రి పర్వదినం 15 వ తేదీ రోజున వరంగల్ ములుగు రోడ్డులోని సప్తధాములో , అశేష భక్త కోటి అందరితో , 365 పార్థీవ లింగాలతో మహా లింగార్చన , హారతి , రుద్ర హోమము శివ పార్వతుల కళ్యాణము కేవలము మూడు గంటలలో అందరి చేత నిర్వహింప చేయ తలపెట్టినామాని , శివానంద గురు కల్చరల్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్ చెప్పారు .ఈ కార్యక్రమము మహామహోపాధ్యాయ తరుణ్ ఇతర ఘనాపాటీలు, వేదం పండితులతో నిర్వహిస్తున్నామని . చూడడానికి రెండు కళ్ళు చాలవని అన్నారు . అంతటి మహా పర్వ దినము న ఉచితముగా యావత్ భక్త మహాశయులకు ఈ మహత్తర భాగ్యము కలుగ జేయడము మునుపెన్నడూ రెండు రాష్ట్రాలలో ఎక్కడ కూడా జరగలేదని , ఇది ఎంతో విశిష్టమైనదని అయన అన్నారు . భక్తులు ఎలాంటి రుసుము లేకుండా అందరిని ఈ కార్యక్రములో పాల్గొనేలా చేస్తామని , కావున అందరు సాంప్రదాయ దుస్తులలో రాగలరని విజ్ఞప్తి చేసారు . ఉదయము 9.00గంటలనుండి 12.00 గంటల వరకు మాత్రమే ఈ అవకాశము ఉంటుందని , సకాలములో రాక పోతే వీలు కాదని తెలిపారు . మరొక ట్రస్టీ బండారు సాయి నారాయణ మాట్లాడుతూ వొచ్చిన అందరికి పండ్లు ప్రసాదాలు ఇవ్వబడునని , ఈ కార్యక్రమానికి మన దేశము నుండే కాక ఇతర దేశాలనుండి




అనేకమంది భక్తులు వొస్తున్నారని , మరియు సినీ ప్రముఖులు , అధికారులు , ఇతర ప్రముఖులు అధిక సంఖ్యలో వొస్తున్నారని , కావున ముందు వొచ్చి ఈ కార్యక్రమములో పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమములో గందె ఉమాశంకర్ , డాక్టర్ రవీందర్ , రాంచందర్ పాల్గొన్నారు

# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### - 5 మునిసిపాలిటీలలో 82.50 శాతం పోలింగ్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి -11:**

మునిసిపల్ ఎన్నికల పోలింగ్ ఖమ్మం జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో 5 మున్సిపాలిటీలలోని 116 వార్డులకు జరిగిన పోలింగ్ లో మొత్తం 82.50 శాతం ఓటింగ్ నమోదైందని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 15.37 శాతం, 11 గంటల వరకు 37.10 శాతం, మధ్యాహ్నం 1 గంట వరకు 59.41 శాతం పోలింగ్ నమోదైందని, సాయంత్రం 3 గంటల వరకు 72.93 శాతం పోలింగ్ నమోదైందని, 5 గంటల వరకు 82.30 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు. పోలింగ్ ముగిసే సమయానికి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, మొత్తంగా ఖమ్మం జిల్లాలో 1,41, 875 మంది ఓటర్లకు గాను 117043 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోగా, ఇందులో 55,506 మంది పురుష ఓటర్లు, 61,520 మంది మహిళా ఓటర్లు, 17 మంది ఇతరులు ఉన్నారు. మొత్తంగా జిల్లాలోని 5 మున్సి పాలిటీలలో 82.50 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు. పోలింగ్ జరిగిన ఏదులాపురం మున్సిపాలిటీలో 85.45 శాతం, వైరా మున్సిపాలిటీలో 83.71 శాతం, సత్తుపల్లి మున్సిపాలిటీలో 77.81 శాతం, కల్లూరు మున్సిపాలిటీలో 87.08 శాతం, మధిర మున్సిపాలిటీలో 78.19 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా కలెక్టరెట్ నుంచి నిరంతరం మానిటరింగ్ చేయడం జరిగిందని అన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పురపాలక ఎన్నికల్లో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను తనిఖీ చేసి ఓటింగ్ సరళిని పరిశీలించి, పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు కల్పించిన వసతులను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎన్నికల సాధారణ పరిశీలకులు పవన్



కుమార్ కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను పరిశీలించారు. వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ లో డిఆర్ఓ పద్మశ్రీ, సిపిఓ శ్రీనివాస్, టెక్నికల్ మేనేజర్ హనుమా చారి, ఈడిఎం దుర్గాప్రసాద్, టెక్నికల్ టీం సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# ఒత్తిడిని జయిస్తేనే ఉన్నత భవిష్యత్తు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

విద్యార్థులు సానుకూల ఒత్తిడిని జయిస్తేనే లక్ష్యాలను సాధించగలరని మోటివేషనల్ స్పీకర్ కాజాంపురం దామోదర్ అన్నారు. హనుమకొండ ఆర్ట్స్ ,సైన్స్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతిభను గుర్తించి నిరంతర సాధనతో ముందుకు సాగాలని సూచించారు.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ చదువుతో పాటు విలువలు, వ్యక్తిత్వ వికాసం అవసరమని అన్నారు. ఆత్మవిశ్వాసంతో నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. లక్ష్యస్పష్టత, క్రమశిక్షణ విద్యార్థి జీవితానికి మూలాధారమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డా. నహీదా పర్వీన్, దామెర నర్సయ్య, తేరాల యుగంధర్, శ్యామ్ పాల్గొన్నారు.




# పట్టుదల ఫలితం

## - విజయవంతంగా సీఎంఏ పూర్తి
## - నాగరమ్మకు అభినందనలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి1:**

నగరానికి చెందిన అర్వపల్లి అఖిల నాగరమ్య గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజ్‌లో సిఎంఎ (కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంటెంట్) కోర్సును పూర్తి స్థాయిలో విజయవంతంగా ఉత్తీర్ణతతో సాధించారు. నిరంతర శ్రమ, క్రమ శిక్షణతో కూడిన చదువు ఆమెను ఈ ఉన్నత విజయానికి చేర్చిందని ఉపాధ్యాయులు ప్రశంసించారు. అఖిల నాగరమ్య 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మామిళగూడెంలోని మాంటిస్సోరి హైస్కూల్ లో విద్యనభ్యసించి, టెన్త్‌లో 9.5 జి.పి.ఎ సాధించారు. సాహితి జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్



పూర్తి చేసి కాలేజ్ టాపర్‌గా నిలిచి తన ప్రతిభను చాటుకున్నారు. ఆమె తల్లిదండ్రులు అర్వపల్లి నాగేష్, శ్రీలక్ష్మి స్థానికంగా చిన్న కిరాణా వ్యాపారం నిర్వహిస్తూ కుమార్తె చదువుకు అన్ని విధాలుగా సంపూర్ణ సహకారం అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, స్థానికులు, ఆమె చిన్ననాటి స్నేహితులు అఖిల నాగరమ్యకు అభినందనలు తెలియజేశారు.

# రామాయంపేటలో ముగిసిన మున్సిపల్ పోలింగ్

## 84.84 శాతం నమోదు! అక్కడక్కడ ఉద్రిక్తతలు..
## చెదరగొట్టిన పోలీసులు గోల్పర్తిలో బీజేపీ-కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఘర్షణ
## భారీగా తరలివచ్చిన ఓటర్లు
## పటిష్ట బందోబస్తు మధ్య ప్రక్రియ పూర్తి

**రామాయంపేట, ఫిబ్రవరి 11 నీలగిరి వార్త**

రామాయంపేట మున్సిపాలిటీ సాధారణ ఎన్నికల పోలింగ్ బుధవారం స్వల్ప ఉద్రిక్తతల నడుమ ముగిసింది. ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు భారీగా తరలిరావడంతో పోలింగ్ కేంద్రాలు సందడిగా మారాయి. మున్సిపాలిటీ వ్యాప్తంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఉత్సాహం చూపడంతో రికార్డు స్థాయిలో 84.84 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ధృవీకరించారు. పోలింగ్ ప్రశాంతంగా సాగుతున్న క్రమంలో పలు వార్డుల్లో రాజకీయ సెగలు రాజుకున్నాయి. ముఖ్యంగా 11వ వార్డు పరిధిలోని గోల్పర్తిలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఓటర్లకు డబ్బులు పంచుతున్నారనే ఆరోపణలతో బీజేపీ మరియు కాంగ్రెస్ శ్రేణులు పరస్పరం వాగ్వాదానికి దిగారు. ఇది కాస్తా ఘర్షణకు దారితీయడంతో ఇరువర్గాలు దాడులు చేసుకునే వరకు వెళ్లాయి.ఘర్షణ సమాచారం అందుకున్న పట్టణ సీఐ వెంకట రాజ గౌడ్, వెంటనే తన బృందంతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని సమీక్షించి, ఘర్షణ పడుతున్న ఇరు పార్టీల నాయకులను, కార్యకర్తలను లాఠీలతో చెదరగొట్టారు. పోలీసుల జోక్యంతో గొడవ సద్దుమణిగి, పోలింగ్ ప్రక్రియ తిరిగి సజావుగా సాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణంలోని సమస్యాత్మక కేంద్రాల్లో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.పోలింగ్ ముగియడంతో అధికారులు బ్యాలెట్ బాక్సులను భద్రపరిచారు. భారీ ఓటింగ్ నమోదు కావడంపై రాజకీయ విశ్లేషకుల్లో ఆసక్తి నెలకొంది.



# అమెరికాభారత్ ట్రేడ్ డీల్ విషయంలో ప్రజలకు నిజం చెప్పాలి

## - రాజనాల శ్రీహరి గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ట్రంప్ ప్రభుత్వం విడుదల చేసిన ఫ్యాక్ట్ షీట్‌ను మౌనంగా మార్చడం అనేది ఒప్పందంలో స్పష్టత లేకపోవడాన్ని చూపిస్తుంది.పప్పుదినుసులపై టారిఫ్ తగ్గింపుతో భారత రైతులకు నష్టం జరిగే అవకాశం ఉంది.భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద పప్పుల ఉత్పత్తిదారుడు. మొదట వి500 బిలియన్ కొనుగోలు “కమిట్‌మెంట్” అన్నారుడఇప్పుడు “ఇంటెండ్” అని మార్చారు.ఇది ప్రభుత్వ హడావుడి ప్రచారానికి మరో ఉదాహర .డిజిటల్ ట్రేడ్ పేరుతో భారత సార్వభౌమత్వం దెబ్బతినకూడదు.



కాంగ్రెస్ పార్టీ వాణిజ్య ఒప్పందాలకు వ్యతిరేకం కాదు కానీ రైతుల ప్రయోజనాలు, దేశ హితం మొదటి ప్రాధాన్యం.

# చీరాలలో రామాలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఆహ్వానం

**శంషాబాద్. ఫిబ్రవరి 11. నీలగిరి వార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా చీరాలలో గురు స్వామి రాంబాబు నిర్మించిన రామాలయ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరుతూ బుధవారం ఆహ్వాన పత్రాన్ని అందజేశారు . గురు స్వామి రాంబాబు సుమారు 10 కోట్ల రూపాయలతో నిర్మించిన రామాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆహ్వానించారు. రాంబాబు తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కోడిగంటి చంద్ర రెడ్డి. మున్సిపల్ మాజీ చైర్మన్ కొలను సుష్మ మహేందర్ రెడ్డి , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్. మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు దండు ఇస్తారి , మాజీ ఎంపీటీసీ పూసలపాటి యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రేటర్ హైదరాబాద్ విభజన సరైనదే స్వాగతించిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

**హైదరాబాద్,ఫిబ్రవరి11 నీలగిరి వార్త**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ని తెలంగాణ ప్రభుత్వం మూడు వేర్వేరు కార్పొరేషన్లుగా విభజించింది. హైదరాబాద్‌ను మూడు డివిజన్లుగా మారుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. ’గ్రేటర్ హైదరాబాద్ ను మూడు కార్పొరేషన్లుగా విభజించడం ద్వారా నగరానికి మంచి జరగబోతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా.. ఇది ఆయన సొంతంగా తీసుకున్న నిర్ణయం కాదు. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి, విపక్షాల అభిప్రాయం తీసుకున్న తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తెలంగాణ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ప్రాంతీయ కార్యాలయంలో నేరుగా సమస్యలు పరిష్కారం అవుతాయి. బీఆర్ఎస్ రాజకీయం కోసం మాట్లాడుతున్నారు. వాళ్లు అధికారంలో ఉన్న రోజుల్లో ఏమీ పట్టించుకోలేదు.

# కరీంనగర్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

### సజావుగా మున్సిపల్ ఎన్నికలు
### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
### పోలింగ్ కేంద్రాల సందర్శన
### ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్
### వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ పర్యవేక్షణ
### కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్ల పరిశీలన

**కరీంనగర్ నీలగిరి వార్త**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు-2026 లో భాగంగా కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి, మున్సిపాలిటీలకు బుధవారం నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా ఎన్నికల సరళని పర్యవేక్షించారు. వెబ్ కాస్టింగ్ ద్వారా కలెక్టరేట్ నుండి ఎన్నికల తీరును పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కౌంటింగ్ ప్రక్రియ కోసం ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించారు. కరీంనగర్ లోని రోడ్లు భవనాల శాఖ ఎస్ ఈ కార్యాలయం, జ్యోతినగర్ లోని ఎస్సార్ ఉన్నత పాఠశాల పోలింగ్ స్టేషన్లను కలెక్టర్ సందర్శించారు. సెయింట్ ఆల్ఫోన్స్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్ ను పరిశీలించారు. ఈ కేంద్రంలో ఓటు వేసేందుకు వచ్చిన వారికి మొక్కలు అందజేశారు.

పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను పరిశీలించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలో ఓటర్ల సంఖ్య, అప్పటి వరకు నమోదైన పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ, ఆన్లైన్లో నివేదికలు సమర్పించాలని రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. సాయంత్రం 5 గంటల్లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు.

**ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్**

రోడ్లు భవనాల శాఖ ఎస్ ఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ లొకేషన్ లో ఉన్న పలు పోలింగ్ స్టేషన్లను సందర్శించి ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు.

**వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళి పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారిలి**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా





సత్పతి వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలకు పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ స్క్రీన్ ల ద్వారా జిల్లా ఎన్నికల అధికారి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ఆవరణలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు ద్వారా అక్కడి పరిస్థితిని సమీక్షించారు.

**కౌంటింగ్ కేంద్రం పరిశీలన**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా ముగియడంతో ఈనెల 13న జరిగే కౌంటింగ్ ప్రక్రియ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ హాల్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఓట్ల లెక్కింపు వివరాలను నిర్దిష్ట ఫార్మాట్లో నమోదు చేయాలని అన్నారు. కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# సంపదతో పాటు జీవితం శాశ్వతం కాదు

### - శాశ్వతం అనేది ఒక్కటే మంచితనం
### - జన్నారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చేలువేరి నర్సయ్య

**జన్నారం 11 ఫిబ్రవరి నీలగిరి వార్త**



సమాజంలో రెండు రకాల మనుషులు ఉంటారని మనం సంపాదిస్తే ఓర్వలేని వారు,మనం ఖాళీగా తిరిగితే ఎగతాళి చేసే వారిని, అలాగే మరికొంతమంది మనం మంచిగా బ్రతికితే అబ్బా వా ళ్ళకేంటి అంటారు. అదే ఏమి చేయలేకపోతే చులకన చూస్తూ నవ్వుతారని, సంపదతో పాటు మన జీవితం శాశ్వతం కాదని, శాశ్వతంగా నిలిచేది ఒక్కటే అదే మన మంచితనం అని ఆ రకంగా ప్రతి ఒక్కరు నడుచుకుంటే చాలా మంచిదని, సీనియర్ పాత్రికేయులు ప్రస్తుత జన్నారం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలువేరి నర్సయ్య అన్నారు. బుధవారం ఆయన ప్రజా సాక్షితో మాట్లాడుతూ పూలలోని మకరందం, మనిషిలోని యోగ్యత ఎంత దాచిపెట్టిన కానీ అది దాగదని, అదే విధంగా సర్దుబాటు లేకపోతే జీవితంలో ఏది సంపూర్ణం కాదని,ఓటమి ఎరుగని వ్యక్తి కన్నా విలువలతో జీవించే వ్యక్తి గొప్పవాడన్నారు.అందరి మేలుకోరే వాడికి ఖచ్చితంగా అంత మంచే జరుగుతుందని,కానీ ఆలస్యం అవుతుందని అన్నారు ఎదుటివాడు బాగుపడితే చూసి ఓర్వలేని వాడికి కచ్చితంగా శిక్ష పడుతుందని,కానీ అది సైతం కొన్ని సందర్భాలలో ఆలస్యం కావచ్చు అన్నారు. ఆలస్యం ఎందుకంటే దేవుడు మంచోడి సహనానికి పెట్టే పరీక్ష, చెడ్డోడు మంచిగా మారడానికి ఇచ్చే అవకాశం అన్నారు. మనిషి జీవితం రైలు ప్రయాణం లాంటిదని,ప్రారంభశీ నుండి గమ్యం చేరేవరకు ఎవరెవరు ఎక్కుతారు,పరిచయాలు చేసుకుంటారు,మధ్యలో దిగిపోతారు, నీ చివరి వరకు నీతో పాటు వచ్చేది నీ గుండె ధైర్యం మాత్రమే అన్నారు. తమ సంతోషంతో పాటు తమ చుట్టూ ఉన్నవారి సంతోషాన్ని కాంక్షించేవారు ఎల్లవేళల ఆనందంగా ఉంటారని అభిప్రాయపడ్డారు. అలాగే కోపంతో చేసే పనులు పశ్చాత్తాపంతో ముగుస్తాయి కానీ,, ప్రశాంతతతో చేసే పనులు మాత్రం పరమానందంతో ముగుస్తాయని నరసయ్య తెలిపారు. ఆవేశం తో మాట్లాడిన మాటలు ఇతరులను సైతం అయినవారిగా మారుస్తాయన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు.

# మహాశివరాత్రికి ముస్తాబవుతున్న శివాలయాలు

**నెక్కొండ 11 ఫిబ్రవరి నీలగిరి వార్త**

మహాశివరాత్రి మహోత్సవానికి వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని శివాలయాలు భక్తితో ముస్తాబవుతున్నాయి. కాకతీయుల కాలం నాటి చారిత్రక కట్టడాలైన పలు గ్రామాల శివాలయాలు శివనామస్మరణతో మారుమోగుతున్నాయి. మండలంలోని పనికర, చిన్నకోర్పోల్ పురాతన శివాలయంతో పాటు పెద్దకోర్పోల్ గ్రామాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. పెద్దకోర్పోల్ గ్రామంలో శ్రీ నాగేంద్ర స్వామి సహిత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయము యొక్క ధర్మకర్త రామానుజం జగదీశ్వర్ మంజుల ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణము అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఆలయ ప్రాంగణం శుభ్రపరిచిన భక్తులు పూలతో, తోరణాలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. తమకు తోచిన తీర్థ ప్రసాదాలు సమర్పిస్తూ, ఓం నమఃశివాయ నినాదాలతో గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోనుంది. సాయంత్రం వేలాది దీపాలతో ఆలయము ప్రకాశవంతమై, భక్తుల హృదయాలలో భక్తి జ్యోతి వెలిగించనుంది. పూర్వకాలం నుండి కొనసాగుతున్న ఈ శివరాత్రి తంతును గ్రామస్తులు యథావిధిగా కొనసాగిస్తూ, తరతరాలకు ఆధ్యాత్మిక వారసత్వాన్ని అందిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని శివాలయాలు భక్తజన సందోహంతో కిటకిటలాడనున్నాయి. హర హర మహాదేవ శంభో! శంకర అంటూ భక్తులు గ్రామంలో శివనామస్మరణ చేస్తుంటారు.



# తంగడపల్లిలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దోపోచవం ధోపోత్సవం బ్రహ్మాండంగా నిర్వహణ

### భక్తుల కోలాహలంతో మారుమోగిన తంగడపల్లి గ్రామం
### గ్రామస్తుల ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన దోపోచవం మహోత్సవం

**నీలగిరి వార్త చేవెళ్ల, ఫిబ్రవరి 11**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలశీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దోపోచవం మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఉదయం వేళ నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. గ్రామంలోని ప్రధాన వీధులు మామిడి తోటరాలు, రంగవల్లులతో అలంకరించబడగా పండుగ వాతావరణం నెలకొంది. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి. లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని పుష్పాలతో, రత్నాభరణాలతో అద్భుతంగా అలంకరించారు. దోపోచవం సందర్భంగా స్వామివారిని ప్రత్యేక వాహనంపై గ్రామ ప్రదక్షిణగా తీసుకెళ్లడం విశేషంగా నిలిచింది. మంగళవాయిద్యాల నడుమ భక్తులు "గోవిందా గోవిందా" అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో హారతులు పట్టి స్వామివారిని ఆహ్వానించారు. చిన్నారులు కూడా ఉత్సాహంగా పాల్గొని పండుగకు మరింత శోభ తీసుకొచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు క్రమబద్ధంగా నిర్వహించబడ్డాయి. గ్రామ పెద్దలు, యువకులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. మొత్తం మీద తంగడపల్లి గ్రామం ఆధ్యాత్మిక క్షేత్రంలా మారింది.దోపోచవం ఉత్సవం సందర్భంగా స్వామివారికి ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాలను సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో విద్యుత్ దీపాలతో అందంగా అలంకరణలు చేశారు. సాయంత్రం వేళ స్వామివారి దోపోచవం దర్శనం భక్తులను ఆహ్లాదపరిచింది. గ్రామంలోని ప్రతి కుటుంబం ఈ ఉత్సవంలో భాగస్వామ్యమైంది. భక్తులు తమ మొక్కులు తీర్చుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. వృద్ధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యం నెలకొంది. భక్తుల కోలాహలం, భజనలతో గ్రామం మారుమోగింది. ఆలయ కమిటీ సభ్యులు శ్రద్ధగా ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ దోపోచవం ఉత్సవం గ్రామస్తుల ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. రాజకీయ భేదాభిప్రాయాలు పక్కనబెట్టి అందరూ కలిసికట్టుగా ఉత్సవాన్ని నిర్వహించడం విశేషం. గ్రామ యువత సేవా కార్యక్రమాల్లో ముందుండి పనిచేశారు. మహిళలు పూలతోరణాలు కట్టి, ముగ్గులతో ఆలయాన్ని అలంకరించారు. పూజా కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించబడ్డాయి. వేద పండితులు ప్రత్యేక హోమాలు నిర్వహించి గ్రామ శ్రేయస్సు కోరారు. రైతులు మంచి పంటలు పండాలని, యువతకు మంచి అవకాశాలు లభించాలని ప్రార్థనలు చేశారు. దోపోచవం సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొంది. స్వామివారి ఆశీస్సులతో గ్రామం అభివృద్ధి





పథంలో ముందుకు సాగాలని భక్తులు కోరుకున్నారు. ఈ ఉత్సవం తంగడపల్లి గ్రామ చరిత్రలో మరో ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది. ప్రతి సంవత్సరం ఇలాగే ఘనంగా నిర్వహించాలని గ్రామస్థులు సంకల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాములు ఉప సర్పంచ్ గోవర్ధన్ దాతన్ గారి జనార్ధన్ గౌడ్ నరసింహారెడ్డి బండ శ్రీనివాస్ గోంగుపల్లి రాఘవేందర్ మూల మల్కా ప్రభాకర్ రాఘవేందర్ రెడ్డి భాస్కర్ రెడ్డి గొల్లగూడెం శ్రీనివాస్ రెడ్డి గోంగుపల్లి శ్రీపాల్ కావాలి శంకర్ పామేనా మానయ్య గ్రామ చిన్నలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# నరవణెళి పుస్తక వివాదం ప్రచురణ సంస్థ పెంగ్విన్‌కు నోటీసులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి11 నీలగిరి వార్త**

భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుందే నరవణెళి రచించిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పుస్తకం విడుదలకు ముందే సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ అవుతుండటం వివాదాస్పదమవుతోంది. దీనిపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు తాజాగా పుస్తక ప్రచురణ సంస్థ పెంగ్విన్ ర్యాండమ్ హౌజ్ ఇండియాకు నోటీసులు పంపారు. ప్రచురితం కాని పుస్తకానికి సంబంధించి పలు ప్రశ్నలు సంధిస్తూ వాటికి వివరణ ఇవ్వాలని ఆ నోటీసులో పేర్కొన్నారు.నరవణెళి పుస్తకం చుట్టూ నెలకొన్న వివాదంపై పెంగ్విన్ సంస్థ 24 గంటల్లో రెండుసార్లు సామాజిక మాధ్యమాల్లో వివరణ ఇచ్చింది. ఈ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదని తొలుత పేర్కొంది. విడుదల కాబోతోన్న పుస్తకం, ప్రీ ఆర్డర్‌కు అందుబాటులో ఉన్న పుస్తకం, పబ్లిష్డ్ పుస్తకం ఒకటి కాదని మార్కెట్లో అన్ని చోట్ల అందుబాటులోకి వచ్చినప్పుడే పబ్లిష్డ్‌గా పరిగణించాలని రెండోసారి వివరణలో పేర్కొంది. నరవణెళి పుస్తకానికి సంబంధించి వచ్చిన ఒక ఆర్టికల్‌ను రాహుల్‌గాంధీ లోక్‌సభలో ప్రస్తావించడం వివాదానికి కారణమైంది. రాహుల్ చర్చలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జోక్యం చేసుకుంటూ ఇంకా విడుదల కాని పుస్తకం గురించి ఎలా ప్రస్తావిస్తారని నిలదీశారు. పుస్తకానికి రక్షణ శాఖ అనుమతి అవసరం. అయితే అనుమతి ఇవ్వలేదని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ గత వారం ఆ పుస్తకాన్ని పార్లమెంటు వెలుపల ప్రదర్శించడంతో వివాదం ముదిరింది. అయితే పెంగ్విన్ సంస్థ ఇచ్చి ప్రకటనను నరవణెళి సమర్థించారు. 'ఇదే ఆ పుస్తకం స్థితి' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. పెంగ్విన్ ప్రకటనను దాంతో షేర్ చేశారు.

# ప్రత్యేక కార్యదర్శిగా జయేశ్ రంజన్ బాధ్యతలు

**హైదరాబాద్,ఫిబ్రవరి11 నీలగిరి వార్త**

గ్రేటర్ హైదరాబాద్, మల్కాజ్ గిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లకు ప్రత్యేక అధికారిగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ బాధ్యతలు స్వీకరించారు. మల్కాజ్‌గిరి జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్.పంకజ, హైదరాబాద్ ఈడీగా స్రామాట్ అశోక్, సైబరాబాద్ ఈడీగా ఎం.సంతోష్, లోక్‌భవన్ జాయింట్ సెక్రటరీగా కె.శశి కిరణాచారిలను రాష్ట్ర సర్కార్ నియమించింది.

# కామారెడ్డిలో దొంగ ఓట్ల కలకలం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రమైన కామారెడ్డి పట్టణంలో దొంగ ఓట్ల కలకలం చోటు చేసుకుంది. పట్టణంలోని 8వ వార్డులో ఓ వ్యక్తి దొంగ ఓటు వేయడానికి వచ్చాడని అతన్ని పట్టుకుని బయటకు పంపించారు. జిల్లా కేంద్రమైన కామారెడ్డి పట్టణంలో దొంగ ఓట్ల కలకలం చోటు చేసుకుంది. పట్టణంలోని 8వ వార్డులో ఓ వ్యక్తి దొంగ ఓటు వేయడానికి వచ్చాడని అతన్ని పట్టుకుని బయటకు పంపించారు. అలాగే 9వ వార్డులో దొంగ ఓట్లు వేస్తున్నారన్న సమాచారంతో బీజేపీ నాయకులు నిఘా పెట్టారు. దేవునిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దేవునిపల్లిలో ఓటు వినియోగించుకుని 9వ వార్డులో ఓటు వేయడానికి రావడంతో బీజేపీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పట్టుకున్నాడు. దాంతో కాంగ్రెస్, బీజేపీ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఇరు వర్గాల దాడిలో పలువురికి గాయాలయ్యాయి. బీజేపీ కార్యకర్త తలకు బలమైన గాయం కావడంతో రక్తస్రావం అయింది. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఏఎస్పీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణ, రూరల్ సీఐలు నరహరి, రామన్ చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. గాయపడిన బీజేపీ కార్యకర్తను జిజిహెచ్ కు తరలించి చికిత్స అందించారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, 9వ వార్డులో తిమ్మక్ పల్లి, కోటాల్ పల్లి, దేవునిపల్లి గ్రామాల నుంచి సుమారు 150 మందిని ఓటరు లిస్టులో చేర్చారని, వారందరితో దొంగ ఓట్లు వేయించడానికి ప్రయత్నించారని ఆరోపించారు.



# డిసిసి అధ్యక్షుడు రౌడీ ఇజం అంటూ నిరసన

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి పై సొంత పార్టీ నేత ఆరోపణలు చేసిన ఘటన చర్చకు దారితీసింది. మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి తన చొక్కా పట్టుకోని తన పై దాడి చేసినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పులేటి సురేష్ ఆరోపిస్తు కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం రోడ్డు మీద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో పార్టీలకు పోటాపోటీ నెలకొంటే చెన్నూరు నియోజకవర్గంలో మాత్రం ఈ ఎన్నికలు మంత్రి వివేక్ వెంకటస్వామి మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ల నడుమ ఆత్మగౌరవ అంశంగా మారింది. తమ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా అధికార పార్టీ నేతలు, ప్రతిపక్ష పార్టీల నేతలు రాత్రింబవళ్ళు కార్మిక బస్తీలలో ఎవ్వరికి వారే కుస్తీ పడుతున్నారు. అభ్యర్థుల జాబితాలో తనకు తీరని అన్యాయం జరిగిందని అందుకు డిసిసి అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి కారణం అంటూ కౌన్సలర్ టికెట్ ఐదు లక్షలకు అమ్ముకోవడం జరిగిందని సురేష్ ఆరోపించారు. గులాబీ పార్టీ, కమ్యూనిస్టు పార్టీ నాయకుల గెలుపు కోసం పనిచేస్తున్నావు అంటూ సురేష్ పై దాడి చేసినట్లు తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ ఇరువురు మంచివారు అంటూ రఘునాథ్ రెడ్డి ముంచే వ్యక్తి అంటు సురేష్ మండిపడ్డారు. సురేష్ ఆరోపణల పై డిసిసి అధ్యక్షుడు



రఘునాథ్ రెడ్డి వివరణ ఇస్తు తను ఎవరి పై చెయ్యి చేసుకోలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ మరో పార్టీ గెలుపు కోసం పనిచేయడం సరి కాదని చెప్పినట్లు తన పై ఆరోపణలు చేయడం తగదని అన్నారు. ప్రజాధరణ ఉన్న వారిని పార్టీ గుర్తించిందని అందులో తన ప్రమేయం ఏమి లేదని అన్నారు.

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం వాట్సాప్ సేవలు ప్రారంభం

- రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం భక్తులకు మరింత సులభంగా సేవలు అందించేందుకు వాట్సాప్ చాట్‌బోట్ సేవలను ప్రారంభించింది.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

»»Services in just a Few Clicks□□ అనే సందేశంతో భక్తులకు అవసరమైన సమాచారం మరియు సేవలను డిజిటల్ విధానంలో అందుబాటులోకి తీసుకు వచ్చింది. గౌరవనీయులు దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ గారి శ్రీయుత కమిషనర్ సూచనల మేరకు ఈరోజు వేములవాడలో ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి గారు అధికారికంగా ఈ సేవలను ప్రారంభించారు.

**ఎలా ఉపయోగించాలి?**

పోస్టర్‌లో ఉన్న ఇ= కోడ్ స్కాన్ చేయండి లేదా 8736936969 నంబర్‌కు వాట్సాప్‌లో "ఎఱ" అని మెసేజ్ పంపండి.

అలా చేస్తే వెంటనే వాట్సాప్ చాట్‌బోట్ ద్వారా దేవస్థానం సేవల వివరాలు లభిస్తాయి.

æ Scan to start your chat now

Sri Rajarajeshwara Swamy Devasthanam

ჟ +91 8736936969

వాట్సాప్‌లో అందుబాటులో ఉన్న సేవలు

"ఓం నమః శివాయ"

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, వేములవాడకు స్వాగతం భక్తులు క్రింది సేవలలో తమకు కావలసినదాన్ని సంబంధిత సంఖ్యను నమోదు చేసి పొందవచ్చు:

దర్శనం సేవల సమయాలు

దర్శన టికెట్ కౌంటర్లు,ప్రసాదం కౌంటర్, అన్న ప్రసాదం,రవాణా సదుపాయాలు, ఆసుపత్రి,దివ్యాంగులకు ,సౌకర్యాలు, తాగునీరు, మరుగుదొడ్లు,కళ్యాణ కట్ట, సమాచారం కేంద్రం,పోలీస్ స్టేషన్,

ఉదాహరణకు: 1 నుండి 12 వరకు సంబంధించిన సంఖ్యను నమోదు చేస్తే సంబంధిత సమాచారం పొందవచ్చు. ఈ డిజిటల్ సేవల ద్వారా భక్తులకు వేగవంతమైన, పారదర్శకమైన మరియు సులభమైన సమాచారాన్ని అందించడం దేవస్థానం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ స్థానాచారి నమిలి







కొండ ఉమేష్ శర్మ ఉప ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్ శర్మ ఈ ఈ రాజేష్ గారు, ఆలయ ఏఈవో బ్రహ్మన్న గారి శ్రీనివాస్ ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ ఆలయ అర్చకులు మరియు వేద పండితులు పాల్గొన్నారు. సాంకేతిక భాగస్వామిగా ఆత్రేయ ఇన్ఫోటెక్ సంస్థ సేవలను అందించింది.

# అక్రిడేషన్ ప్రక్రియ కు బ్రేక్

- అక్రిడిటేషన్ పాలసీపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ పాలసీపై వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వానికి మంగళవారం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అక్రిడిటేషన్ కమిటీ, నిబంధనలు, అర్హతలకు సంబంధించి ప్రభుత్వ జీవోను సవాలు చేస్తూ హైటెక్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. డిజిటల్, కేబుల్ ఛానళ్లకు అక్రిడిటేషన్‌ల జారీకి నిర్ణయించిన అర్హతలు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం అక్రిడిటేషన్‌ల జారీ ప్రక్రియ మొదలైందని, జీవో అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరగా.. ఏ ప్రాతిపదికన మార్గదర్శకాలు జారీ చేసిందో తెలుసుకోకుండా స్టే ఇవ్వలేమని ధర్మాసనం పేర్కొంది. 3 వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలని సీఎస్, సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి, సమాచారశాఖ కమిషనర్, మీడియా అకాడమీ ఛైర్మన్‌లకు ఆదేశాలు జారీ చేస్తూ విచారణను మార్చి 12కు వాయిదా వేసింది.



# వేములవాడ మున్సిపాలిటీలో ముగిసిన పోలింగ్: 77.80 శాతం నమోదు

- అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు అందిన గణాంకాల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 77.80 శాతం పోలింగ్ నమోదైంది ఈ ఎన్నికల్లో మొత్తం 31,803 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, వారిలో 14,742 మంది పురుషులు, 17,055 మంది మహిళలు, మరియు ఆరుగురు ఇతరులు ఉన్నారులి. లిపురుషుల కంటే మహిళా ఓటర్లే అత్యధిక సంఖ్యలో తరలివచ్చి ఓటు వేయడం విశేషం. ఉదయం నుండే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరడంతో ఎన్నికల సందడి నెలకొంది. అధికారుల పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిసిన ఈ ఎన్నికల ద్వారా అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది.



# మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడానికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపిన!!

## - బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-11 నీలగిరి వార్త**

సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కర్రే సంజీవరెడ్డి మాట్లాడుతూ బుధవారం జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్ల అందరికి ధన్యవాదాలు తెలుపుతూ దేశంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న పథకాలకు అభివృద్ధి పనులకు ప్రజలందరూ అకర్షితులై తెలంగాణ లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలను సుల్తానాబాద్ మున్సిపల్ లో పది సీట్లు గెలిచి మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించుకుంటామని, ధీమా వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, సౌదరి మహేందర్ యాదవ్,కామని రాజేంద్రప్రసాద్, కందుల శ్రీనివాస్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, హనుమంత్ రెడ్డి, కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, వడ్లకొండ శశివర్ధన్,దాసరి చందు, వలస సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు..



# చల్మెడ నాయకత్వంలో ముచ్చటగా మూడోసారి మున్సిపల్ పీఠంపై గులాబి జెండ ఎగరడం ఖాయం

- పొలాస నరేందర్ మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో కేసీఆర్ పాలనలో మున్సిపల్ బీఅర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధికే పట్టం కట్టబోతున్న పట్టణ ఓటర్లు కెసిఅర్ పాలనలో కండ్లకు కట్టినట్లు కనబడుతున్న అభివృద్ధిని చూసి జై కేసీఆర్ అంటు కార్ కే ఓటేసిన ఓటర్లు మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోబోతున్న బీఅర్ఎస్ పార్టీ అభ్యర్థులు.



# కాల్వ శ్రీరాంపూర్: బైక్‌ట్రాలీ ప్రమాదంలో గాయపడిన వెంకటేష్‌కు తక్షణ చికిత్స స్థానిక ప్రజాప్రతినిధుల స్పందన

**పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 11 నీలగిరి వార్త**



కాల్వ శ్రీరాంపూర్ మండల పరిధిలోని భారత్ సిమెంట్ కంగన హాల్ మూలమలుపు వద్ద మంగళవారం సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో ద్విచక్ర వాహనం మరియు ఆటో ట్రాలీ మధ్య రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. తారుపల్లి గ్రామానికి చెందిన గండికోట వెంకటేష్ (24), తండ్రి ఎల్లయ్య, గ్లామర్ ఏపీ 09 6383 నంబర్ గల ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా, టీఎస్ 02 యూసీ 3245 నంబర్ గల ఆటో ట్రాలీని ఢీకొన్నట్లు సమాచారం. మూలమలుపు వద్ద ఎదురెదురుగా వచ్చిన వాహనాలు ఒక్కసారిగా ఢీకొనడంతో వెంకటేష్ రోడ్డుపై పడిపడి గాయపడ్డాడు.ప్రమాదాన్ని గమనించిన ఉపసర్పంచ్ గోలి సుధాకర్ వెంటనే స్పందించి గాయపడిన యువకుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే సర్పంచ్ బంగారి రమేష్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ ఆసుపత్రికి చేరుకుని బాధితుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన వైద్యం అవసరమని భావించి అంబులెన్స్‌లో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఎమ్మెల్యే భార్య స్టోర్‌లో చోరీ స్టోర్ ఉద్యోగి పనే అని గుర్తించిన పోలీసులు

**హైదరాబాద్,ఫిబ్రవరి11 నీలగిరి వార్త**

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సతీమణి అనుశ్రీ రెడ్డి నిర్వహిస్తున్న డిజైనర్ స్టోర్‌లో జరిగిన చోరీ కేసును బంజారాహిల్స్ పోలీసులు ఛేదించారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లోని ఎన్‌బీటీ నగర్‌లో ఓ డిజైనర్ స్టోర్‌ను అనుశ్రీ రెడ్డి నిర్వహిస్తున్నారు. ఈనెల 6న ఆ స్టోర్‌లో ఓ చోరీ జరిగింది. ఈ స్టోర్‌లో హౌస్‌కీపింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న అమీనుల్ హక్(38) ఈ చోరీకి పాల్పడ్డాడని పోలీసులు గుర్తించారు. అస్సాంకు చెందిన ఈ నిందితుడు కొన్ని నెలలుగా స్టోర్‌లో నమ్మకంగా పనిచేస్తున్నాడు. ఈ నెల 6న రాత్రివేళ పక్కా ప్రణాళికతో స్టోర్‌లోకి ప్రవేశించిన నిందితుడు.. సీసీటీవీ కెమెరాలకు చిక్కకుండా కిటికీ గుండా లోపలికి వెళ్లాడు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# శంషాబాద్ ను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ లో విలీనం చేయడానికి నిరసిస్తూ టిఆర్ఎస్ ఆందోళన

- కొనమోల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

- భారీగా తరలివచ్చిన టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు






**శంషాబాద్. ఫిబ్రవరి 11. నీలగిరి వార్త**

శంషాబాద్ ప్రాంతాన్ని గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయడం తగదని శంషాబాద్ పేరుతో ప్రత్యేక మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని శంషాబాద్ టిఆర్ఎస్ పార్టీ నాయకుడు కోనమోల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శంషాబాద్ జోన్ ను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం శంషాబాద్ పట్టణంలో తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు . ప్రజా పాలన కొనసాగిస్తున్నామని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాభిషానికి వ్యతిరేకంగా పనిచేస్తూ శంషాబాద్ ఉనికిని దెబ్బతీయాలని కుట్రలు పన్నుతున్నదని ఆయన దుయ్యబట్టారు. అంతర్జాతీయ విమానాశ్రయం. హై స్పీడ్ రైల్వే కారిడార్. బుల్లెట్ ట్రైన్ లకు హబ్ గా మారుతున్న శంషాబాద్ ను ప్రత్యేక మునిసిపల్ కార్పొరేషన్ గ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న శంషాబాద్ ప్రాంతానికి రాష్ట్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. శంషాబాద్ పేరుతో ప్రత్యేక మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తేనే ఈ ప్రాంతానికి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం నిర్ణయం మార్చుకుని ప్రత్యేక మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు టిఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయి నుండి ఆందోళన చేస్తుందని స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా ప్రజలను సమీకృతం చేసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని కోనమోల శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మంచర్ల హరికృష్ణ . మురళి గౌడ్. సాగర్. దేవేందర్ మొహమ్మద్ గౌస్. రోడ్డ క్రాంతి కుమార్. నవీన్. సురేష్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి నీరు లక్ష్యం ఎక్కడ.....?

అధికారులపై గ్రామస్తుల ఆగ్రహం.. నీటి సరఫరా

పునరుద్ధరించాలంటూ ప్రజల డిమాండ్..

మండలంలో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామాల్లో ఆందోళన

తాగునీరు లేక మహిళల కష్టాలు..

అధికారులు తక్షణమె జోక్యం చేసుకోవాలని కోరుతున్న ప్రజలు..

**నీలగిరి వార్తఫిబ్రవరి 11, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని పలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రతి ఇంటికి పరి శుద్ధమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ ప్రతిష్టాత్మక పథకం కొన్ని రోజులుగా సరిగా అమలు కాకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ. అనేక గ్రామాల్లో పైపులైన్లలో నీటి ఒత్తిడి తగ్గిపోవడం, మోటార్లు పనిచేయకపోవడం, మరికొన్ని చోట్ల లీకేజీలు ఏర్పడడం వల్ల సరఫరా పూర్తిగా నిలిచిపోయిందని స్థానికులు చెబుతున్నారు.తాగునీరు అందక మహిళలు ఉదయం నుంచే బావులు, చెరువులు, చేతి పంపుల వద్ద క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోవడం వల్ల వారి దైనందిన పనులు దెబ్బతింటున్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరిశుభ్రమైన నీరు అందక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవి ముందే నీటి సమస్య తీవ్రం పరిష్కారం కోరుతూ గ్రామస్తుల డిమాండ్ వేసవి కాలం ప్రారంభమయ్యే ముందు నుంచే నీటి సమస్యలు ఉత్కంఠ కలిగిస్తున్నాయి. భవిష్యత్తులో పరిస్థితి మరింత విషమించే అవకాశముందని ప్రజలు అంటున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు పరిశీలించి మోటార్ల మరమ్మతులు, పైపులైన్ల సరిదిద్దడం వంటి చర్యలు చేపట్టి నిరంతర నీటి సరఫరా జరిగేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రతి ఇంటికి నీరు లక్ష్యం ఎక్కడ? మండలంలో అమలుపై ప్రశ్నలు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి త్రాగు నీరు అందించాలనే ప్రభుత్వ లక్ష్యం ఎంతవరకు నెరవేరుతోందో అధికారులు సమాధానం చెప్పాలని గ్రామస్తులు కోరుతున్నారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# చెల్పూర్ లో ఘనంగా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**హుజురాబాద్/చెల్పూర్, 11 ఫిబ్రవరి నీలగిరి వార్త**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పిలుపు మేరకు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం (జఖీా) ఆధ్వర్యంలో బుధవారం హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో 'ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల' లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు.

**కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన:**

ఈ కార్యక్రమంలో భాగంగా బ్యాంకు ఖాతాదారులకు అవసరమైన కేవైసీ ప్రాముఖ్యత మరియు చాలా కాలంగా లావాదేవీలు జరపని ఖాతాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సామాజిక భద్రతా పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు: అతి తక్కువ ప్రీమియంతో లభించే ప్రమాద మరియు జీవిత బీమా పథకాలు. అటల్ పెన్షన్ యోజన మరియు జన్ ధన్ యోజన ఖాతాల ప్రయోజనాలు. సుకన్య సమృద్ధి యోజన: ఆడపిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అందిస్తున్న పొదుపు పథకం.

**సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930:**

ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే తక్షణమే 1930 హెల్ప్ లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. అపరిచితులకు బ్యాంకు వివరాలు, ఓటీపీలు పంచుకోవద్దని హెచ్చరించారు.

**పాల్గొన్న ముఖ్య అతిథులు:**





ఈ కార్యక్రమంలో చెల్పూర్ గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి రఘు, గ్రామ ఉపసర్పంచ్, ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ రంజిత్, సి.ఎఫ్.ఎల్ కౌన్సిలర్ బి. కృష్ణ మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రజలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఈ సందర్భంగా కోరారు.

# జగిత్యాల జిల్లాలో పటిష్ట బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్‌కు బ్యాలెట్ బాక్స్‌ల తరలింపు

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

**జగిత్యాల టౌన్ ఫిబ్రవరి 11 నీలగిరి వార్త**

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ముగిసిందని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు తెలిపారు.అన్ని పోలింగ్ కేంద్రాల నుండి బ్యాలెట్ బాక్స్‌లను పటిష్టమైన పోలీస్ బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్‌కు తరలించినట్లు తెలిపారు.స్ట్రాంగ్ రూమ్ పరిసరాల్లో పోలీసు అధికారులు, సిబ్బందితో 24 గంటల పహారా ఏర్పాటు చేసి మల్టీ-లేయర్ భద్రతా వ్యవస్థ అమలు చేస్తున్నామని తెలిపారు. సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగుతోందని అన్నారు.జిల్లాలో ఎన్నికల ప్రక్రియ మొత్తం శాంతియుతంగా ముగియడంలో ప్రజలు, ఎన్నికల అధికారులు, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేశారని ఎస్పీ ప్రశంసించారు. ప్రశాంతంగా ఓటింగ్ ప్రక్రియ ముగియడంలో కృషి చేసిన పోలీస్ సిబ్బందికి మరియు అధికారులకు అభినందనలు తెలిపారు. అలాగే ప్రజలు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ కూడా ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.




# బాధిత కుటుంబానికి సహాయం

**బయ్యారం,ప్రజాసాక్షి ,ఫిబ్రవరి 11**

బయ్యారం మండల కేంద్రంలోని మబ్బు వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.మృతుని కుటుంబాన్ని బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆ కుటుంబానికి తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యం అందించారు.ఈ యొక్క కార్యక్రమంలో కంబాల ఐలయ్య, లతీఫ్,మబ్బు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణి చేసిన కత్తి రమేష్ రాజా

**బయ్యారం,ప్రజాసాక్షి ,ఫిబ్రవరి 11.**

మండల కేంద్రంలో బయ్యారం స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణలో భాగంగా బుధవారం బయ్యారం గాంధీసెంటర్ క్రీడామైదానంలో కత్తి సత్యం జ్ఞాపకార్థం వారి కుమారుడు బయ్యారం 5వ వార్డు సభ్యులు కత్తి రమేష్ రాజా బయ్యారం స్పోర్ట్స్ టీం సభ్యులందరికి టీ షర్ట్స్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో గుడిసె దామోదర్,బచ్చల సాయి,గండు విజయ్,మండ నవీన్, క్రీడాకారులందరూ పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలు

ప్రశాంతంగా కొనసాగుతున్న కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు.

క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తువిధుల పట్ల నిర్లక్ష్యం

వహిస్తే కఠిన చర్యలు: సిబ్బందికి సీపీ హెచ్చరిక

**కరీంనగర్ బ్యూరో నీలగిరి వార్త**

కరీంనగర్: కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గారు తెలిపారు. బుధవారం జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించి, భద్రతా తీరుగతులను స్వయంగా పర్యవేక్షించారు. ముఖ్యంగా క్రిటికల్ (సమస్యాత్మక) పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సీపీ, అక్కడ ఏర్పాటు చేసిన అదనపు బలగాల మోహరింపును తనిఖీ చేశారు. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షేత్రస్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు.

**సిబ్బందికి జారీ చేసిన ప్రధాన సూచనలు**

ప్రజా రక్షణే ముఖ్యం: పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వృద్ధులు మరియు దివ్యాంగులకు ప్రాధాన్యతనివ్వాలని ఆదేశించారు.నిఘా పటిష్టం: ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సిసి కెమెరాల నిఘా నిరంతరం ఉండాలని, అనుమానిత వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.క్రమశిక్షణ: విధుల్లో ఉన్న పోలీసులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గౌరవప్రదమైన ప్రవర్తన: ప్రజలతో మర్యాదగా ప్రవర్తిస్తూనే, శాంతిభద్రతల విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో సీపీ వెంట ట్రైనీ ఐపిఎస్ సోహం, పలువురు ఉన్నతాధికారులు మరియు స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొ న్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు కట్టుదిట్టమైన బందోబస్తు కొన సాగు తుందని, ప్రజలు ఎటువంటి భయాం దోళనలు చెందకుండా ఓటు వేయాలని సీపీ గౌష్ ఆలం పిలుపునిచ్చారు. ప్రస్తుతం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.



# వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి

కొవ్వూరు: కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో 39 లక్షల జలజీవన్ మిషన్ నిధులతో మంచినీటి వాటర్ ట్యాంక్ నిర్మాణానికి బుధవారం కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు జనసేన పార్టీ కొవ్వూరుమండల కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు కూటమి గ్రామ నాయకులకు ప్రత్యేక కృషి వల్ల ఈ నిధులు మంజూరు అయ్యాయని మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన నాయకులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకరపద్మిని ఎంపీటీసీ ఏరుబంటి సురేష్ కొవ్వూరు మండల టిడిపి వైస్ ప్రెసిడెంట్ ఏరు బండి వీర వెంకట్రావు ,చౌటుపల్లి సూర్యనారాయణ కొక్కిరిపాటి రాజు చౌటుపల్లి బాబ్జి సుంకర సత్యనారాయణ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సతీష్ కుటమి నాయకులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి ఉత్సవాలపై సమన్వయ సమావేశం

కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో భక్తులకు సంపూర్ణ సదుపాయాలు శాఖల వారీగా బాధ్యతల కేటాయింపులి కొవ్వూరు: మహా శివరాత్రి ఉత్సవాలు ఈ నెల 15వ తేదీన కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో జరగనున్న నేపథ్యంలో, ఏర్పాట్లపై సమగ్ర సమ న్వయం కోసం రెవెన్యూ డివిజినల్ అధికారి రాణి సుస్మిత బుధవారం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, శివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఈనెల 13వ తేదీ నుండి నుండి ఉత్సవాల ముగింపు వరకు అన్ని శాఖలు అప్రమత్తంగా వ్యవహరించా లన్నారు. భక్తులు సురక్షితంగా స్నానాలు ఆచరించేందుకు స్నానఘట్టాలలో ఇసుక మేటలు తొలగించి పరిశుభ్రత పాటించాలని, ప్రమాద నివారణార్థం నదిలో మెష్‌లు ఏర్పాటు చేయాలని, ప్రమాదకర ప్రాంతాల్లో ఎరుపు జెండాలు ఏర్పాటు చేసి బోట్లను సిద్ధంగా ఉంచాలని ఆర్డీవో రాణి సుస్మిత సూచించారు. గజ ఈతగాళ్ళు, లైఫ్ జాకెట్లు, బోట్ల వెనుక నెట్‌లు ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ, అగ్నిమాపకశాఖ, విపత్తుల నిర్వహణా శాఖల సమన్వయంతో చర్యలు తీసు కోవాలని తెలిపారు. ఆలయ ప్రాంగణం, స్నానఘట్టాలు, పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత, త్రాగునీరు, లైటింగ్, తాత్కా లిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ శాఖకు ఆర్డీవో ఆదేశించారు. 24 గంటలు శానిటేషన్ సిబ్బంది విధులు నిర్వహించేలా టీంలు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తుల రక్షణార్థం పోలీస్ శాఖ 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, స్నానఘట్టాల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని, వాహనాలను నిర్దేశిత ప్రదేశాల్లో నిలిపి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ తరపున ప్రథమ చికిత్సా కేంద్రం, అంబులెన్స్‌లు, యాంటీవెనమ్ మందులు ఏర్పాటు చేయాలని సూచించారు. అగ్నిమాపక శాఖ తగిన పరికరాలు, ఫైర్ ఎక్స్టింగ్విషర్లు ఏర్పాటు చేసి సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరా నిరాటంకంగా ఉండేలా ట్రాన్స్‌కో శాఖ చర్యలు తీసుకోవాలని తెలిపారు.

భక్తుల సౌకర్యార్థం జల్లు స్నానాల ఏర్పాట్లు, దీపారాధనకు ప్రత్యేక ప్రదేశం, పలహారాల పంపిణీకి ప్రత్యేక స్థలం, బ్రెస్ట్ ఫీడింగ్ రూమ్, సీనియర్ సిటిజన్స్ రూమ్



ఏర్పాటు చేయాలని సూచించారు. పంచాయతీ ప్రాంతాలలోని స్నానఘట్టాలు శుభ్రపరచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు తెలిపారు. స్కూల్, ఎన్‌సీసీ విద్యార్థులను వాలంటీర్లుగా విని యోగించుకోవాలని ఆర్డీవో రాణి సుస్మిత సూచించారు. కొవ్వూరు మున్సిపల్ చైర్‌పర్సన్ భావన రత్న కుమారి మాట్లాడుతూ, ఉత్సవాల విజయవంతానికి మున్సిపాలిటీ పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని, పరిశుభ్రత, త్రాగునీరు, లైటింగ్, చెత్త తొలగింపు చర్యలు క్రమం తప్పకుండా చేపట్టాలని అధికారులకు సూచించారు. భక్తులకు సౌకర్యం కలిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచే యాలని కోరారు. ఈ సమావేశంలో కొవ్వూరు తహశీల్దారు ఎమ్ దుర్గా ప్రసాద్, , మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, సిఐ పి విశ్వం, డిప్యూటీ డి ఎం హెచ్ వో జె సంధ్య , డివిజనల్ పంచాయతీ అధికారిపి పద్మావతి, ట్రాన్స్ కో ఏ ఈ ఎస్ ఎస్ ప్రసాదరావు, స్టేషన్ ఫైర్ ఆఫీవర్ఎన్. సత్యనారాయణ, ఆర్ అండ్ బి డి ఈ వి ఎన్ ఎమ్ రావు, అర్చకులు ఎమ్ ఎస్ మూర్తి, ఏపీఎస్ఆర్టీసీ, ఎం. శ్రీనివాస మూర్తి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఎ.జి.ఆర్.బి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆర్&బి, ఎండోమెంట్స్, అర్చకులు పాల్గొన్నారు.

# మానవతా మెగా జాబ్ డ్రైవ్ ను సద్వినియోగం చేసుకోండిబి జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్

కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి

రాజమండ్రి జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో వికాస్ సహకారంతో మానవత సంస్థ ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేళ నిర్వహణ ఈనెల 13 వ తేదీన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గోపాలపురం వారి ఆధ్వర్యంలో శార్వాణి హై స్కూల్ నందు ఉదయం 10 గంటల నుండి మెగా జాబ్ డ్రైవ్ జరగనున్నందున జిల్లాలోని నిరుద్యోగులైన యువత యువకులు పదో తరగతి ఐటిఐ ఇంటర్,ఐ.టి.ఐ, డిగ్రీ,ఇంజనీరింగ్ చేసిన నిరుద్యోగులు ఈ జాబ్ మేళా ను వినియోగించుకోవాలి అని తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ వై.మేఘ స్వరూప్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ వారి ఛాంబర్ లో బ్రోచర్ విడుదల చేసి పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ . 20 పైగా కంపెనీలు, 12 వందల ఉద్యోగాలు ఇవ్వడానికి , మిరాకిల్ సొల్యూషన్స్, ఇసుజు, హెచ్డిఎఫ్సి, ఆక్సిస్ బ్యాంక్,పానోసోనిక్, హుందాయి వంటి ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీస్ వస్తున్నాయి అని శార్వాణి స్కూల్, గోపాలపురం నందు 13 వ తేదీన అందరూ హాజరై ఉద్యోగాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమం లో మానవతా అధ్యక్షులు ఫణి కిషోర్, జిల్లా బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ జోడాల వెంకట్, వికాస మేనేజర్ బాబు పాల్గొన్నారు.



# పంపింగ్ స్కీమ్ కాల్వను రాజకీయం చేస్తున్నారు

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి రైతులకు వినియోగపడే పంపింగ్ స్కీమ్ కాల్వను రాజకీయం చేస్తు న్నారని, ఏ.పి.ఎస్.ఐ.డి.సి అధికారులు, మరి కొంత మంది టీడీపీ నాయకులు కలిసి దురుద్దేశం తో చేస్తున్న విషయమని వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకం నిన్నటి వరకు అధ్యక్ష కార్యదర్శులు గా పని చేసిన కైగాల రాంబాబు, ఆత్కూరు రాంబాబు లు ఆరోపించారు. బుధవారం వేగేశ్వరపురం లో స్కీమ్ రైతులు ఓ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భన్గా మాజీ అధ్యక్షులు కైగాల రాంబాబు మాట్లాడుతూ, అధికారి గురవయ్య గతం నుంచి కాల్వ విషయం లో ఇబ్బంది పెడుతూనే ఉన్నా రని అన్నారు. తను తెలుగుదేశం పార్టీ కి చెందిన వాడి నే కానీ టీడీపీ వర్గాలు నాపై అసత్య ఆరోపణలు చేసారని అన్నారు. 41 జి.ఓ స్టే ను టీడీపీ పెద్దలు చెప్పి నందుకే కోర్టు నుంచి తొలగించానని, పదవిని తప్పు కోవడానికి సిద్ధమే నని అన్నారు. కానీ ఈ.ఈ. గురవయ్య బల్లిపాడుకు చెందిన నాయకులు కాకర్ల శ్రీను, తదితరులు చెప్పినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. 25 సంవత్సరాలు నుండి అధ్యక్ష పదవి చేసిన తనపై గౌరవం ఉంచకుండా తాళాలు పగులకొట్టడం, రికార్డులు మాయం చేయటానికి అన్నారు. 25 సంవత్సరాలు నుండి రికార్డులన్ని ఉన్నాయో లేవో తనకు అనుమానం వస్తోందని అన్నారు. కొంతమంది రైతులు మాట్లాడుతూ కాల్వ నీరు సవ్యన్గా వచ్చిందంటే రాంబాబు వల్లే నని, రాజకీయం చేసి రైగుల మధ్య వివాదం పెడుతున్నారని అన్నారు. స్కీమ్ కార్యదర్శి అతుకురు రాంబాబు మాట్లాడుతూ, నోటీస్ ఇచ్చిన రాలేదని అధికారులు చెప్పటాన్ని వ్యతిరేకించారు. కార్యదర్శిగా తనకు కూడా సమాచారం ఇవ్వాలని, ఈ.ఈ. నిబంధనల కు వ్యతిరేకంగా వ్యవహరించా



రని అన్నారు. అధ్యక్షులు రాంబాబు మాట్లా డుతూ ఈ.ఈ. చెప్పినవన్నీ ఆబద్ధాలని, గుళ్లో వెంకన్న ముందు తేల్చుకుందాం అన్నారు. కొత్త కమిటీ వేయాలంటే, బహిరంగంగా రైతుల తో సమావేశం పెట్టి రాజకీయ ప్రమేయం లేకుండా కొత్త కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. మద్దుకురి సతీష్, వల్లభాని సుబ్బారావు, తైలం పోసారవు, తోరం మాటిరెడ్డి నాగయ్య, మద్దుకురి ప్రసాద్, వల్లభని శ్రీధర్, మీసాలు అబ్బులు తదితరులు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లికార్జున స్వామినీ దర్శించుకున్న వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి

మంత్రాలయం, ఫిబ్రవరి 11 నీలగిరి వార్త

శ్రీశైలం క్షేత్రంలో వెలసిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకున్న వైసీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు వై. ప్రదీప్ రెడ్డి ఆయనకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం, సదుపాయాలు ఏర్పాటు చేశారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.



# శ్రీ మాన్యయ సుధ విద్యార్థుల కోసం పరీక్షను ప్రారంభించిన.. శ్రీ మఠం పీఠాధిపతులు సుబుదేంద్ర తీర్తులు

మంత్రాలయం, ఫిబ్రవరి 11 నీలగిరి వార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో 7వ బ్యాచ్ శ్రీ మాన్యయసుధ విద్యార్థుల కోసం పరీక్షను శ్రీ మఠం పీఠాధిపతులు సుబుదేంద్ర తీర్తులు,మరియు శ్రీ వ్యాసరాజ మఠం పీఠాధిపతులు శ్రీ విద్య శ్రీ తీర్థ స్వామి ఇరువురు దీప ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను మూల్యాంకనం చేయడంలో దేశ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ప్రముఖ పండిట్లు పాల్గొన్నారు. ఈ పరీక్షను అత్యంత పాండిత్యం మరియు ఆధ్యాత్మికంగా సుసంపన్నం చేసే కార్యక్రమంగా మార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ మన్యాయసుధ విద్యార్థులు చిచోలి శ్రీవత్స, శ్రీనిధి, సుభోద దేశాయ్, అచ్యుత, బాలసుబ్రమణ్యం, సుధన్, సుతేజ, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.





# సుబ్బరామారెడ్డికి మాతృవియోగం

రాయవరం ఫిబ్రవరి 11 నీలగిరి వార్త

రాయవరం గ్రామం ప్రముఖ పారిశ్రామికవేత్త తేతల సుబ్బరామిరెడ్డి కి మాతృవియోగం కలిగింది. ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, సుమారు 20 సంవత్సరాలు పాటు రాయ వరం గ్రామ సర్పంచ్ గా సేవలు అందజేసిన దివంగత తేతల నాగిరెడ్డి సతీమణి తేతల సీతయ్యమ్మ ( 88) బుధవారం మృతి చెందారు. ఈమెకు సుబ్బరామిరెడ్డి, నారా యణమూర్తి ఇద్దరు కుమారులు, కుమార్తె మాలతి ఉన్నారు. కెవిఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ నవీన్ రెడ్డి ఈమెకు మనవడు. సీత య్యమ్మ మృతికి గ్రామ సర్పంచ్ చంద్రమళ్ళ రామకృష్ణ ,ఎంపీపీ నౌడు వెంకటరమణ, టిడిపి సీనియర్ నాయకుడు ,గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వుండవల్లి రాంబాబు, గ్రామం లోని పలువురు ప్రముఖులు, గ్రామస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.



# పేరు మార్చితే సహించేది లేదు కేంద్ర మాజీ మంత్రి శీలం

విశాఖ/ విజయనగరం నీలగిరి వార్త




మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఏంజిఎన్ఆర్ఈజిఏ) పేరు మార్పు, పథకంలో చట్టాల నియమాల మార్పు కాంగ్రెస్ పార్టీ ఏమాత్రం సహించబోదని మాజి కేంద్ర మంత్రి, ప్రస్తుత ఏపీసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జెడి శీలం అన్నారు. విజయనగరం జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యలయం లో మంగళవారం మీడియా సమావేశంలో పై వాఖ్యలు చేసారు. పేదలకు ఉపాధి పథకంలో భాగంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ అమలు చేసిన పథకాన్ని నీరు గారుస్తూ ఎన్డిఏ కూటమి పేదలకు అన్యాయం చేస్తుందన్నారు. ఈ అన్యాయంపై కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున గళం విప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రెసిడెంట్ విద్యా సాగర్,టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాస రావు, జిల్లా ఒబిసి చైర్మన్ భోగవిల్లి వెంకట రమణ తదితరలు పాల్గొన్నారు.

# అభిషేక్ శర్మకు అనారోగ్యం!!

ఫిబ్రవరి 12న జరిగే టీ20 ప్రపంచ కప్ 2026లో భారత్, నమీబియా ఆడనున్నాయి. ఈ మ్యాచ్‌కు సన్నద్ధమవుతున్న టైంలో ఓపెనర్ అభిషేక్ శర్మ అనారోగ్యానికి గురయ్యాడనే వార్త అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది. భారత జట్టు తదుపరి మ్యాచ్ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతుంది, అక్కడ మంగళవారం ఆటగాళ్లు ప్రాక్టీస్ చేశారు. అయితే, అభిషేక్ శర్మ ఈ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదు. మంగళవారం జరిగిన శిక్షణా కార్యక్రమంలో టీం ఇండియా ఆటగాళ్లు చాలా మంది పాల్గొన్నారు. గాయం నుంచి కోలుకున్న ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ కూడా ఢిల్లీలో జట్టుతో చేరాడు. సుందర్ కూడా ప్రాక్టీస్ చేస్తున్నట్లు కనిపించాడు. అభిషేక్ శర్మ ఇంకా అనారోగ్యంతో ఉన్నాడని కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్ పేర్కొన్నాడు. అనారోగ్యంతోనే అతను అమెరికాతో జరిగిన మ్యాచ్ ఆడాడని తెలిపారు. భారత కోచ్ ర్యాన్ టెన్ డోస్చాట్ మాట్లాడుతూ, "అభిషేక్ శర్మ ప్రస్తుతం కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. రెండు రోజుల్లో అతను పూర్తిగా ఫిట్‌గా ఉంటాడని, తదుపరి మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడని ఆశిస్తున్నాము." అమెరికాతో జరిగిన మ్యాచ్ లో, అభిషేక్ తన మొదటి బంతికే అవుట్ అయ్యాడు. అనారోగ్యం కారణంగా ఫీల్డింగ్ కు కూడా రాలేదు. సంజు శాంసన్ కూడా నెట్స్‌లో చెమటోడ్చాడు. ఫిబ్రవరి 12వ తేదీకి ముందు అభిషేక్ శర్మ ఫిట్‌గా లేకుంటే, సంజు శాంసన్‌ను జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఉందని ఊహాగానాలు ఉన్నాయి. కంటిన్యూగా ఓపెనింగ్ అవకాశాలు పొందుతున్న శాంసన్ అనుకున్నంత రాణించలేకపోతున్నాడు. టీ20 ప్రపంచ కప్2026లో భారత జట్టు తన తొలి మ్యాచ్‌ను అమెరికాతో 29 పరుగుల తేడాతో గెలుచుకుంది. తర్వాత మ్యాచ్ ఫిబ్రవరి 12న నమీబియాతో టీమిండియా తలపడనుంది, ఆ తర్వాత ఫిబ్రవరి 15న భారత్ జం పాకిస్తాన్ మధ్య మ్యాచ్ ఉంటుంది. ఈ మ్యాచ్ కోసం టీమిండియా కొలంబోకు వెళుతుంది.




# రెండో మ్యాచ్‌కు టీమిండియా సిద్ధం

## టీమిండియా ముమ్మరంగా సాధన
## నేడు నమీబియాతో అమీతుమీ
## గ్రూప్-ఏలో ఢిల్లీ వేదికగా మ్యాచ్
## సంజూ శాంసన్ ఓపెనర్‌గా బరిలోకి..
## అభిషేక్ శర్మకు విశ్రాంతినిచ్చే చాన్స్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీని ఘనంగా ప్రారంభించిన టీమిండియా.. రెండో మ్యాచ్‌కు సిద్ధమైంది. గ్రూప్–ఏలో భాగంగా ఢిల్లీ వేదికగా జరిగే మ్యాచ్‌లో నమీబియాతో అమీతుమీ తేల్చుకోనుంది. అమెరికాతో జరిగిన తొలి మ్యాచ్‌లో అతి కష్టం మీద గెలిచిన టీమిండియా.. ఈ మ్యాచ్‌లో దుమ్మురేపాలని భావిస్తోంది. ఆదివారమే ఢిల్లీకి చేరుకున్న టీమిండియా ముమ్మరంగా సాధన చేస్తోంది.అయితే ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియాకు ఎదురుదెబ్బ తగిలింది. విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ ఈ మ్యాచ్ ఆడటం సందేహంగా మారింది. ప్రస్తుతం అతను ఉదర సంబంధిత సమస్యలతో బాధపడుతున్నాడు. అమెరికాతో మ్యాచ్‌లోనూ ఇదే సమస్యతో బ్యాటింగ్ చేసిన అభిషేక్ శర్మ ఫీల్డింగ్‌కు రాలేదు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న అభిషేక్ శర్మ మంగళవారం ప్రాక్టీస్ సెషన్‌లో కనిపించలేదు. అభిషేక్ శర్మ ఉదర సంబంధిత సమస్యలతో బాధపడుతున్నాడని బ్యాటింగ్ కోచ్ ర్యాన్ టెన్ దస్కాటే మీడియాకు తెలిపాడు. మ్యాచ్‌కు ఇంకా రెండు రోజుల సమయం ఉందని, ఆ సమయానికి కోలుకుంటాడని ఆశిస్తున్నామని చెప్పాడు. మరోవైపు సంజూ శాంసన్ నెట్స్‌లో తీవ్రంగా ప్రాక్టీస్ చేశాడు. మరో ఓపెనర్ ఇషాన్ కిషన్‌తో కలిసి బ్యాటింగ్ సాధన చేశాడు. ఈ క్రమంలోనే నమీబియాతో మ్యాచ్‌లో సంజూ శాంసన్ ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. ముందస్తు చర్యల్లో భాగంగా నమీబియాతో మ్యాచ్ నుంచి అభిషేక్ శర్మకు విశ్రాంతి కల్పించనున్నారు.న్యూజిలాండ్‌తో సిరీస్‌లో దారుణంగా విఫలమై తుది జట్టులో చోటు కోల్పోయిన సంజూ శాంసన్‌కు ఇది సువర్ణవకాశం. ఈ మ్యాచ్‌లో అతను భారీ ఇన్నింగ్స్‌తో చెలరేగితే.. తుది జట్టులో కొనసాగుతాడు. ఓపెనర్లు ఇద్దరూ లెఫ్టార్మ్ బ్యాటర్లే అయిన నేపథ్యంలో సంజూ శాంసన్ ఫామ్‌లోకి వస్తే అతనికి ప్రాధాన్యత లభిస్తోంది.తీవ్ర జ్వరంతో అమెరికాతో మ్యాచ్‌కు దూరమైన జస్‌ప్రీత్ బుమ్రా రీఎంట్రీ ఇవ్వనున్నాడు. అదే జరిగే మహమ్మద్ సిరాజ్‌పై వేటు పడనుంది. అమెరికాతో మ్యాచ్‌లో సిరాజ్ మూడు వికెట్లతో సత్తా చాటాడు. అయినప్పటికీ బుమ్రా రీఎంట్రీతో అతను బెంచ్‌కే పరిమితం కానున్నాడు. ఎక్స్‌ట్రా స్పిన్నర్‌తో బరిలోకి దిగితే అర్ష్‌దీప్ సింగ్ కూడా బెంచ్‌కే పరిమితమవుతాడు. అతని స్థానంలో కుల్దీప్ యాదవ్ ఆడుతాడు.మిగతా కాంబినేషన్‌లో ఎలాంటి మార్పులు జరిగే అవకాశం లేదు. ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, శివమ్ దూబే, రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ బ్యాట్ ఝులిపించాల్సిన అవసరం ఉంది.నమీబియాతో తలపడే భారత తుది జట్టు(అంచనా)ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ/సంజూ శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, రింకూ సింగ్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్/కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా/మహమ్మద్ సిరాజ్, వరుణ్ చక్రవర్తి.

# ధోని ప్రపంచ రికార్డును సమం చేసిన డి కాక్



ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026లో చిన్న జట్లు అద్భుతంగా రాణిస్తాయి. పెద్ద జట్లను దాదాపు ఓడించినంత పని చేస్తున్నాయి. మరోవైపు స్టార్ క్రికెటర్లు రికార్డుల వేటలో పడ్డారు. దక్షిణాఫ్రికా స్టార్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ క్వింటన్ డి కాక్ మాజీ భారత కెప్టెన్ ధోనీ ప్రపంచ రికార్డును సమం చేశాడు. కెనడాతో జరిగిన మ్యాచ్‌లో క్వింటన్ రెండు క్యాచ్‌లు అందుకున్నాడు. దీంతో డికాక్ టీ20 ప్రపంచ కప్‌లో అత్యధిక వికెట్ల రికార్డులో ధోనీతో సమం చేశాడు. టీ20 ప్రపంచ కప్‌లో డికాక్ మొత్తం 32 వికెట్లలో భాగస్వామిగా ఉన్నాడు. ధోనీ కూడా తన టీ20 ఇంటర్నేషనల్ కెరీర్‌లో 32 మంది బ్యాటర్లను వికెట్ కీపింగ్ ద్వారా డిస్మిసల్స్ చేశాడు. ఇప్పుడు డి కాక్ చరిత్ర సృష్టించడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. నెక్స్ట్ మ్యాచ్‌లో కొత్త ప్రపంచ రికార్డు సృష్టించవచ్చు. పొట్టి ప్రపంచ కప్ చరిత్రలో అత్యధిక వికెట్లలో పాలు పంచుకున్న వికెట్ కీపర్ విషయానికి వస్తే.. టాప్ లో క్వింటన్ డికాక్, ఎంఎస్ ధోనీ ఉన్నారు. కమ్రాన్ అక్మల్ మూడో స్థానంలో, వెస్టిండీస్ దినేష్ రామదిన్ నాల్గవ స్థానంలో, శ్రీలంక మాజీ కెప్టెన్ కుమార సంగక్కర, ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ జోస్ బట్లర్ ఐదవ స్థానంలో ఉన్నారు.కెనడాతో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ప్రోటీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ అర్ధ సెంచరీ సాధించి 59 పరుగులు చేశాడు. రయాన్ రికల్టన్ 33 పరుగులు, డేవిడ్ మిల్లర్ 23 బంతుల్లో 39 పరుగులు, ట్రిస్టన్ స్టబ్స్ 19 బంతుల్లో 34 పరుగులు చేశారు. కెనడా బౌలర్ అంష్ పటేల్ మెరిశాడు. 31 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీశాడు. 214 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన కెనడా జట్టు 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 156 పరుగులు మాత్రమే చేసింది. నవనీత్ ధాలివాల్ 64 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఇతర బ్యాటర్ల నుంచి అతడికి సహకారం లభించలేదు.






# ఉత్కంఠ మధ్య సౌతాఫ్రికా విజయం

ప్రపంచం ఫిబ్రవరి 11, 2026ని గుర్తుంచుకుంటుంది. బుధవారం జరిగి మ్యాచ్‌లో అన్ని ఉత్కంఠభరితమైన పరిమితులను దాటింది. ఒకే మ్యాచ్‌లో రెండు సూపర్ ఓవర్లు. దీనిని టీ20 ప్రపంచ కప్ చరిత్రలో అత్యంత ఉత్కంఠభరితమైన పోటీ అని పిలవడం తప్పు కాదు. కొన్నిసార్లు ఆఫ్ఘనిస్తాన్ గెలుస్తుందని అనిపించింది. కొన్నిసార్లు దక్షిణాఫ్రికా తిరిగి పోరాడుతుంది. మ్యాచ్ ప్రతి క్షణం మారుతూనే ఉంది. కొన్నిసార్లు ఎవరైనా ఫ్రీ హిట్‌పై రనౌట్ అవుతారు, కొన్నిసార్లు సైరన్ మోగుతుంది. రెండు సూపర్ ఓవర్లు చివరి బంతికి వికెట్ , సిక్స్‌తో ముగిశాయి. చివరికి, దక్షిణాఫ్రికా గెలిచింది, ఆఫ్ఘన్ ఆటగాళ్లకు నిరాశ తప్ప మరేమీ మిగిల్చలేదు. టీ20 వరల్డ్ కప్‌లో బుధవారం సూపర్ మ్యాచ్ జరిగింది. బంతి బంతికి సస్పెన్స్‌తో మ్యాచ్ వావ్ అనిపించింది. మట్నదట మ్యాచ్ టై. ఆ తర్వాత సూపర్ ఓవర్ కూడా టై. మరో సూపర్ ఓవర్ లాస్ట్ బాల్ వరకూ టై వైపే వెళ్లింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో గ్రూప్ డీ ప్రత్యర్థి దక్షిణాఫ్రికాతో ఆఫ్ఘనిస్థాన్ పోటీ పడింది. టాస్ గెలిచిన ఆఫ్ఘనిస్తాన్ దక్షిణాఫ్రికాపై బౌలింగ్ వేసి.. 6 వికెట్లకు 187 పరుగులకే పరిమితం చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ 19.4 ఓవర్లలో 187 పరుగులకు ఆలౌట్ అయింది. మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది. సూపర్ ఓవర్‌లో ఆఫ్ఘనిస్తాన్ 17 పరుగులు చేసింది. అయితే దక్షిణాఫ్రికా ఆ స్కోరును సమం చేసింది. దాంతో మ్యాచ్‌ను మరో సూపర్ ఓవర్ వచ్చింది. రెండవ సూపర్ ఓవర్‌లో దక్షిణాఫ్రికా 24 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది, కానీ ఆఫ్ఘనిస్తాన్ ఆలౌట్ అయింది. ఆఫ్ఘనిస్తాన్ తన తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయింది. ప్రోటీస్ కెనడాపై విజయంతో తమ ప్రచారాన్ని ప్రారంభించింది. ఆస్ట్రేలియా ఈ రోజు జరిగే రెండవ మ్యాచ్‌లో ఐర్లాండ్‌తో తలపడుతుంది. ఇంగ్లాండ్ చివరి మ్యాచ్‌లో వెస్టిండీస్‌తో తలపడుతుంది..దక్షిణాఫ్రికా ప్లేయింగ్ 11 -- ఐడెన్ మార్క్రామ్ (కెప్టెన్), క్వింటన్ డి కాక్ (వికెట్ కీపర్), ర్యాన్ రికెల్టన్, డెవాల్డ్ బ్రూవిస్, డేవిడ్ మిల్లర్, ట్రిస్టన్ స్టబ్స్, మార్కో జాన్సన్, జార్జ్ లిండే (కార్బిన్ బాష్ స్థానంలో), కగిసో రబాడ, కేశవ్ మహారాజ్ మరియు లుంగి న్గిడి.ఆఫ్ఘనిస్తాన్ ప్లేయింగ్ ఎలెవన్ - రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), ఇబ్రహీం జద్రాన్, గుల్బాదిన్ నైబ్, సిదిఖుల్లా అటల్, దర్వేష్ రసూలీ, అజ్మతుల్లా ఒమర్జాయ్, మహ్మద్ నబీ, రషీద్ ఖాన్ (కెప్టెన్), ఫజల్హక్ ఫరూఖీ, నూర్ అహ్మద్ మరియు ముహమ్మద్ రెహమాన్.

# షమీ, సర్ఫరాజ్ ఖాన్‌లకు మొండిచేయి



భారత క్రికెట్ నియంత్రణ మండలి 2025–26 సీజన్‌కు సంబంధించి ఆటగాళ్ల వార్షిక సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాను విడుదల చేసింది. ఈసారి ప్రకటించిన జాబితాలో ఊహించని మార్పులు చోటుచేసుకున్నాయి. టీమిండియా దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గ్రేడ్ తగ్గడం ఒక ఎత్తైతే.. స్టార్ పేసర్ మహమ్మద్ షమీ, యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ వంటి ప్లేయర్లకు అసలు కాంట్రాక్టే దక్కకపోవడం మరో ఎత్తు. గతంలో 34 మందికి చోటు కల్పించిన బీసీసీఐ, ఈసారి ఆ సంఖ్యను 30కి తగ్గించింది. బీసీసీఐ నిబంధనల ప్రకారం.. ఒక నిర్దిష్ట సీజన్‌లో కనీసం నిర్ణీత సంఖ్యలో అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడితేనే సెంట్రల్ కాంట్రాక్ట్‌కు అర్హత లభిస్తుంది. మహమ్మద్ షమీ, సర్ఫరాజ్ ఖాన్, ఇషాన్ కిషన్, ముకేశ్ కుమార్‌లు గత కాంట్రాక్ట్ సైకిల్‌లో ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడలేదు. షమీ గాయం కారణంగా సుదీర్ఘ కాలం దూరంగా ఉండగా, సర్ఫరాజ్ ఖాన్ ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నా తుది జట్టులో అవకాశం దక్కలేదు. దీంతో వీరికి కాంట్రాక్ట్ రెన్యూవల్ కాలేదు. ఇది షమీ కెరీర్‌పై సెలక్టర్ల ఆలోచనను స్పష్టం చేస్తోంది. ఈసారి గ్రేడ్–ఏ లో కేవలం శుభ్‌మన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా మాత్రమే చోటు దక్కించుకున్నారు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గ్రేడ్–బీ కి పరిమితమయ్యారు. వీరు కేవలం ఒకటి లేదా రెండు ఫార్మాట్లకే పరిమితం కావడం లేదా భవిష్యత్తు ప్రణాళికల్లో యువ ఆటగాళ్లకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఈ మార్పు జరిగినట్లు తెలుస్తోంది. ఆశ్చర్యకరంగా, నిలకడగా రాణిస్తున్న ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ గ్రేడ్–సి కి పడిపోయారు.

# నా బౌలింగ్‌కు భారత్ భయపడుతోంది

## పాకిస్థాన్ మిస్టరీ స్పిన్నర్ ఉస్మాన్ తారిక్



భారత అభిమానులు తన బౌలింగ్ చూసి భయపడుతున్నారని పాకిస్థాన్ మిస్టరీ స్పిన్నర్ ఉస్మాన్ తారిక్ అన్నాడు. అందుకే తన బౌలింగ్ గురించి ఎక్కువగా చర్చిస్తున్నారని అభిప్రాయపడ్డాడు. అమెరికాతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ఉస్మాన్ తారిక్ (3/27) మూడు వికెట్లతో పాకిస్థాన్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.అయితే ఉస్మాన్ తారిక్ బౌలింగ్ శైలి వివాదాస్పద రీతిలో ఉండటంతో సోషల్ మీడియా వేదికగా విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా భారత నెటిజన్లు ఉస్మాన్ తారిక్‌ది త్రో బౌలింగ్ అని, ఐసీసీ ఎలా అనుమతిచ్చిందని ప్రశ్నించారు. ఉస్మాన్ తారిక్.. బంతిని విసిరే ముందు తన చేతులను విభిన్న కోణాల్లో తిప్పుతూ.. బ్యాటర్ దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తాడు. అతని యాక్షన్‌లో ఒక రకమైన 'హెజిటేషన్'ఉంటుంది. ఆగి ఆగి వేయడం వల్ల బ్యాటర్ టైమింగ్ దెబ్బతింటుంది. చూడటానికి త్రో బౌలింగ్‌లా కనిపిస్తోంది.అమెరికాతో మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న ఉస్మాన్ తారిక్ ముందు భారత నెటిజన్ల విమర్శలను ప్రశ్నించగా..తన బౌలింగ్ చూసి వారంతా ఒత్తిడికి గురవుతున్నారని చెప్పాడు. 'ప్రస్తుతం జరుగుతున్న చర్చలు చూస్తుంటే.. ఒత్తిడి మాపై కంటే భారత జట్టుపైనే ఎక్కువగా ఉంటుందని నా అభిప్రాయం. వారు కొన్ని విషయాలను వ్యతిరేకిస్తున్న తీరు చూస్తుంటే అది స్పష్టమవుతోంది. అయితే మీడియాలో ఏం జరుగుతుందో నాకు అనవసరం. నా దృష్టి అంతా నా క్రికెట్, ప్రాక్టీస్‌పైనే ఉంది.'అని ఉస్మాన్ తారిక్ తెలిపాడు.జట్టు ప్రదర్శనపై వస్తున్న విమర్శలకు సమాధానంగా రికార్డుల గురించి ఆయన ఒక కొత్త కోణాన్ని ప్రస్తావించాడు. 'మనం రికార్డులను కేవలం ఓడిపోవడం ప్రారంభించినప్పటి నుంచి కాకుండా, మొదటి నుంచి లెక్కించాలి. అలా చూస్తే మనకు మంచి రికార్డు ఉందనే విషయం తెలుస్తుంది. అవి కూడా టైటిల్ మ్యాచ్‌లే అన్న విషయాన్ని మర్చిపోకూడదు. పాత విజయాలను కూడా పరిగణనలోకి తీసుకున్నప్పుడే జట్టు అసలు బలం తెలుస్తుంది.'






## ఇక డాక్టర్ శ్రీలీల
## ఎంబిబిఎస్ పట్టా పుచ్చుకున్న నటి

టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ శ్రీలీల తన జీవితంలో ఒక అద్భుతమైన ఘట్టాన్ని పూర్తిచేసుకుంది. వెండితెరపై నటిగా అలరిస్తున్న ఆమె, ఇప్పుడు అధికారికంగా డాక్టర్ శ్రీలీలగా మారారు. తన మెడికల్ డిగ్రీని విజయవంతంగా పూర్తి చేసిన శ్రీలీల తాజాగా కాన్వోకేషన్ వేడుకలో మెడిసిన్ పట్టాను అందుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు ఫొటోలు వైరల్‌గా మారాయి. నిజానికి శ్రీలీల తన తల్లి, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వర్ణలత గారిని స్ఫూర్తిగా తీసుకుని మెడిసిన్ వైపు అడుగులు వేశారు. గత ఏడాది చేతినిండా సినిమాలతో అత్యంత బిజీగా ఉన్నప్పటికీ, తన లక్ష్యం కోసం చదువుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఒక్కోసారి రోజంతా షూటింగ్‌లతో బిజీగా ఉంటూనే, విరామ సమయంలో పుస్తకాలు చదువుతూ ఆమె పడ్డ శ్రమ ఇప్పుడు ఫలించింది. చిన్నతనంలో తన అమ్మమ్మ అనారోగ్యం పాలైనప్పుడు ఒక వైద్యురాలిగా సేవ చేయాలన్న తన కోరికను ఆమె నేడు నెరవేర్చుకున్నారు.




## నిఖిల్ స్వయంభు టీజర్ విడుదల

యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా 'స్వయంభు'. సమ్మర్ కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం బుధవారం విడుదల చేసింది. పాన్ ఇండియా స్థాయిలో అత్యున్నత సాంకేతిక విలువలతో, 3ఆ ఫార్మాట్‌లో రూపొందిన ఈ టీజర్ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నిఖిల్ క్రీస్తుశకం 985 నాటి పరాక్రమవంతుడైన యోధుడిగా కనిపిస్తున్నారు. భారీ సెట్టింగ్‌లు, అద్భుతమైన పీరియడ్ వార్ సీక్వెన్స్‌లతో కూడిన ఈ టీజర్, నిఖిల్ మేకోవర్ మరియు ఆయన యుద్ధ విన్యాసాలను అద్భుతంగా ఆవిష్కరించింది. సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాల ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తుండగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ విజువల్స్ సమకూర్చారు. 'కార్తికేయ-2' విజయం తర్వాత నిఖిల్ నటిస్తున్న ఈ చిత్రంపై టాలీవుడ్‌తో పాటు దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి.



## ఓటిటిలోనూ దురంధర్ దూకుడు

ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన చిత్రం 'ధురంధర్'. దాదాపు రెండు నెలలు థియేటర్‌లలో సందడి చేసి బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన ఈ చిత్రం.. ఇప్పుడు ఓటీటీలోనూ హవా చూపిస్తోంది. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన 'ధురంధర్'.. జనవరి 30న నెట్‌ఫ్లిక్స్ (ఔ꠰బ్గొ÷తిలీ) వేదికగా డిజిటల్ ప్రేక్షకుల ముందుకు అందుబాటులోకి వచ్చింది. స్ట్రీమింగ్‌కు వచ్చిన తొలిరోజు నుంచే వ్యూస్‌లో సత్తా చూపిస్తూ పలు రికార్డులను సొంతం చేసుకుంటోంది. పదిరోజుల్లో ఈ సినిమాకు దాదాపు 16 మిలియన్ల వ్యూస్ (15.9) వచ్చినట్లు నెట్‌ఫ్లిక్స్ తెలిపింది. మొదటి మూడు రోజుల్లోనే 7.6మిలియన్ల వ్యూస్‌తో గ్లోబల్ టాప్-10 నాన్ ఇంగ్లీష్ ఫిల్మ్ జాబితాలో నెం.1 స్థానంలో నిలిచిన 'ధురంధర్'. ఫిబ్రవరి 2 నుంచి 8 వరకూ 8.2 మిలియన్ల వ్యూస్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఏకంగా 11 దేశాల్లో నం.1 స్థానంలో కొనసాగుతోంది. తొలిభాగం సూపర్ హిట్ కావడంతో చిత్రబృందం రెట్టింపు ఉత్సాహంతో రెండో పార్ట్‌ను విడుదల చేసేందుకు సిద్ధమైంది. మొదటి భాగానికి మించి ఇది విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందని నిర్మాత జ్యోతి దేశ్‌పాండే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అందుకే ఐదు భాషల్లో ఒకేసారి విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. తొలి చిత్రానికి కొనసాగింపుగా 'ధురంధర్2' రెడీ అవుతోంది. మార్చి 19న ఈ చిత్రాన్ని విడుదల కానుంది. ఇటీవల విడుదల చేసిన టీజర్ పార్ట్2పై అందరినీ ఆకట్టుకున్న విషయం తెలిసిందే.




## తొలి జీతంతో స్కూలు ప్రారభం
## నటి మోనాలిసా కీలక నిర్ణయం

మహా కుంభమేళాలో పూసల దండలు అమ్ముతూ ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించిన 'కుంభమేళా బ్యూటీ' మోనాలిసా ఇప్పుడు తన జీవితంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. తన మొదటి సినిమా నుంచి వచ్చే రెమ్యునరేషన్‌తో బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభిస్తానని ప్రకటించి అందరి ప్రశంసలు అందుకుంటోంది. సాధారణ జీవితం నుంచి సినీ రంగం వరకు ఆమె చేసిన ఈ ప్రయాణం ఇప్పుడు ఎంతో మందికి ప్రేరణగా మారింది. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా సమయంలో మోనాలిసా దండలు అమ్ముతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమెకు అనూహ్యంగా సినిమా అవకాశాలు వచ్చాయి. ప్రస్తుతం ఆమె సినీ పరిశ్రమలో అడుగుపెట్టి వరుస చిత్రాలతో బిజీగా మారింది. ఇటీవల ఆమె తొలి హిందీ చిత్రం 'ది డైరీ ఆఫ్ మణిపూర్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని భావోద్వేగానికి గురైంది. సినీ ప్రపంచంలోకి వచ్చినా తన పాత జీవితాన్ని ఎప్పటికీ మర్చిపోనని, ఆ అనుభవాలే తనకు బలం ఇచ్చాయని తెలిపింది. ఇటీవల మోనాలిసా మళ్లీ ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లి గంగా తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించింది. తన జీవితాన్ని మార్చిన ఆ స్థలానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సమాజానికి తిరిగి ఏదో చేయాలనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. మధ్యప్రదేశ్‌లోని ఖార్గోన్ జిల్లాలో బాలికల కోసం పాఠశాల స్థాపించాలన్నదే తన కల అని చెప్పింది. ఆ ప్రాంతాల్లో అమ్మాయిలకు సరైన విద్యావకాశాలు లేవని, చదువు లేక వెనుకబడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. బాలికల విద్య ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని, అందుకే తన సంపాదనను వ్యక్తిగత సౌకర్యాల కోసం కాకుండా భవిష్యత్ తరాల కోసం వినియోగించాలనుకుంటున్నానని మోనాలిసా స్పష్టం చేసింది. ప్రస్తుతం ఆమె మూడు సినిమాలతో బిజీగా ఉంది. అందులో రెండు తెలుగు చిత్రాలు కాగా, మరోటి హిందీ చిత్రం 'ది డైరీ ఆఫ్ మణిపూర్'. సినీ రంగంలో ఎదుగుతూ సమాజానికి సేవ చేయాలన్న ఆమె సంకల్పం నెటిజన్ల ప్రశంసలు అందుకుంటోంది.